https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే సారధ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక



హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 5 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ మంగళవారం, సెప్టెంబర్,29, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులా..?

మీరే నష్టపోతారు: కేటీఆర్

హైదరాబాద్,సెప్టెంబర్,28: పేదలను కొట్టి పెద్దలకు పెట్టడం ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కాంగ్రెస్ నేతల భూములు ముట్టుకోరు? పేదల భూములపై మాత్రం పడతారు. హైడ్రాకు కాంగ్రెస్ నేతల భూములు కనపడవా?. రైతుల ఇంటికి పోలీసులను పంపాల్సిన అవసరం ఏంటి? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెడితే మీరే నష్టపోతారు అంటూ వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తెలంగాణభవన్‌లో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలన మూడేళ్ల మురిపెం అయ్యింది. కాంగ్రెస్ 420 హామీలిచ్చి ప్రజలను మోసం చేసింది. తెలంగాణలో గడిచిన మూడేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి ఒ?క్క మంచి పనైనా చేశాడా?. రేవంత్ రెడ్డికి తెలిసింది భూములు అమ్మడం, భూములు కొనడం. రేవంత్‌కు తెలిసింది భూముల దందా ఒక్కటే. బహదూర్‌గూడ భూములపై రేవంత్ రెడ్డి కన్నుపడింది. రేవంత్ పేదల కడుపుకొట్టి పెద్దవాళ్ల కడుపు నింపే ప్రయత్నం చేస్తున్నారు. సుప్రీంకోర్టు వెళ్లి అయినా సరే మన భూములను కాపాడుకుందాం. బహదూర్‌గూడలో రేవంత్ రెడ్డికి రైతులు కనబడటం లేదు. అక్కడ రూ.6000 కోట్ల భూములు మాత్రమే కనిపిస్తున్నాయి. ఫార్మాసిటీని రద్దు చేసి భూములు వెనక్కి ఇస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారు. అధికారంలోకి వచ్చాక మాత్రం ఫ్యూచర్ సిటీ కడుతామని అంటున్నారు. రైతులు భూములు ఇచ్చింది.. ఫార్మా సిటీ కోసమే తప్ప ఫ్యూచర్ సిటీ కోసం కాదు. రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు మహేశ్వరం, కల్వకుర్తి



ప్రాంతాల్లో భారీ భూదందా చేస్తున్నారు. బినామీలు ఎవరెవరు? వారి పేర్లు అన్ని సమయం వచ్చినప్పుడు చెప్తా. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెడితే మీరే నష్టపోతారు. ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారు.బుల్లెట్ ట్రైన్‌కు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదు. బుల్లెట్ రైలు పేరుతో చేసే భూ దోపిడీకే మేము వ్యతిరేకం. శంషాబాద్ ఎయిర్‌పోర్టు కోసం సేకరించిన భూముల్లోనే బుల్లెట్ ట్రైన్ పెట్టొచ్చు కదా. ఏడాదిన్నరలో మళ్లీ కేసీఆర్ వస్తారు. కేసీఆర్ వచ్చాక మళ్లీ మీ పట్టాలు మీకు అప్పగిస్తాం. మోసపోతే గోస పడతారని కేసీఆర్ ముందే చెప్పారు.' అని కామెంట్స్ చేశారు.

ఓటుకు నోటు కేసు :

సీఎం రేవంత్ రెడ్డికి బిగ్ రిలీఫ్

హైదరాబాద్,సెప్టెంబర్,28: ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి బిగ్ రిలీఫ్ లభించింది. గతంలో ఈడీ అటాచ్ చేసిన రూ.50 లక్షల ఉత్తర్వులను అప్పిలేట్ ట్రైబ్యునల్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కేసులో ఏసీబీ ఇప్పటికే రూ.50 లక్షల్ని స్వాధీనం చేసుకుని ట్రయల్ కోర్టులో భద్రపరిచిందని, అంతే మొత్తాన్ని ఈడీ అటాచ్ చేయాల్సిన అవసరం లేదని ట్రైబ్యునల్ స్పష్టం చేసింది. 2015వ సంవత్సరంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డిపై ఓటుకు నోటు కేసు నమోదయింది. 2015లో తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్ ఓటును కొనుగోలు చేసేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలతో ఏసీబీ కేసు నమోదు చేసింది. ఆ సమయంలో రూ. 50 లక్షల నగదును ఏసీబీ స్వాధీనం చేసుకుని రేవంత్ రెడ్డి సహా ఇతర నిందితులను అరెస్టు చేసింది. ఆ తర్వాత ఈ వ్యవహారం ఆధారంగా మనీ లాండరింగ్ కోణంలో ఈడీ కేసు నమోదు చేసి, ఆస్తులను అటాచ్ చేయగా, తాజాగా అప్పిలేట్ ట్రైబ్యునల్ ఆ నిర్ణయాన్ని రద్దు చేస్తూ రేవంత్ రెడ్డికి ఊరట నిచ్చింది.



పశ్చిమబెంగాల్‌లో విజయ్ టీవీకే ఎంట్రీ..!



కోల్‌కతా: తమిళనాడులో పార్టీ పెట్టిన తొలి ప్రయత్నంలోనే సంచలన విజయం సాధించిన టీవీకే.. ఇప్పుడు ఇతర రాష్ట్రాల్లో పాగా వేసే ప్రయత్నాలు ఆరంభించింది. తమిళనాడు సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ పశ్చిమ బెంగాల్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఈ మేరకు టీవీకే పార్టీ కార్యాలయాన్ని పుర్బా బర్ధమాన్ జిల్లాలోని బర్ధమాన్‌లో ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యాలయాన్ని ఆ పార్టీ బెంగాల్ స్టేట్ కో-ఆర్డినేటర్ చైతాలి రాయ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలు జిల్లాల నాయకులు పాల్గొన్నారు. ప్రస్తుతానికి రాజకీయ కార్యకలాపాల కంటే కూడా సామాజిక సేవ, సంక్షేమ కార్యక్రమాల ద్వారా సాధారణ ప్రజలకు చేరువ కావడమే తమ పార్టీ ప్రధాన ఉద్దేశమని పార్టీ నాయకులు అంటున్నారు. మరోకవైపు ఇప్పటికే పశ్చిమ బెంగాల్‌లో టీవీకే పార్టీ యాక్టివ్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా పుర్బా బర్ధమాన్ జిల్లాతో పాటు బీర్భం, బంకురా, పురూలియా జిల్లాల్లో ఆ పార్టీ చురుగ్గా సామాజిక కార్యకలాపాల్లో పాలు పంచుకున్నట్లు సమాచారం. ఈ ఏడాది వెస్ట్ బెంగాల్‌కు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి అధికారాన్ని చేపట్టింది. దాంతో అప్పటివరకూ తనకు తిరుగులేదనుకున్న తృణమూల్ కాంగ్రెస్ భారీ ఎదురుదెబ్బ తగిలినట్లయ్యింది. ఆ ఎన్నికల్లో బీజేపీ 207 సీట్లతో అధికారం చేజిక్కించుకోగా, తృణమూల్ కాంగ్రెస్ 80 సీట్లకే పరిమితమై ఘోర ఓటమి పాలైంది. అయితే ఇప్పుడు పశ్చిమ బెంగాల్‌లో ఆ రెండు పార్టీలకు ప్రత్నామ్నాయ పార్టీగా ఎదగాలని భావిస్తున్న టీవీకే.. అందుకు తగ్గ రాజకీయ వ్యూహాన్ని సిద్ధం చేసుకునే క్రమంలో తొలి అడుగు వేయడంతో ఆ పార్టీ మరోసారి వార్తల్లో నిలిచింది. వచ్చే ఎన్నికల్లో గట్టి పోటీ ఇవ్వాలనే ఉద్దేశంలో భాగంగానే ఇప్పట్నుంచే ఆ పార్టీ తమ కార్యాచరణను ఆరంభించిందని విశ్లేషకులు

తెలంగాణ సచివాలయంలో తీవ్ర ఉద్రిక్తత

రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు ఆందోళన



హైదరాబాద్,సెప్టెంబర్,28: తెలంగాణ సచివాలయంలో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. ఏళ్లు గడుస్తున్నా తమకు రావాల్సిన బిల్లులు రాకపోవడంతో విసిగిపోయిన రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఛాంబర్ ఎదుట ఆందోళనకు దిగారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వచ్చిన వారిని భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగాయి. సంవత్సరాలు గడుస్తున్నా బిల్లులు మంజూరు కాకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆందోళనకారులు వాపోయారు. తమ సమస్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను, ఫైనాన్స్ సెక్రటరీని కలిసేందుకు ప్రయత్నిస్తే అధికారులు అనుమతించడం లేదని మండిపడ్డారు. ఎన్నిసార్లు చుట్టూ తిరిగినా భట్టిని కలిసే అవకాశం ఇవ్వడం లేదని, కనీసం అపాయింట్‌మెంట్ కూడా దొరకడం లేదని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో అపాయింట్‌మెంట్ ఇప్పించే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు ఛాంబర్ ఎదుట బైఠాయించి భీష్మించుకు కూర్చున్నారు. ప్రభుత్వ తీరుపై నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో సచివాలయ భద్రతా సిబ్బంది, పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులను అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. సచివాలయంలో ప్రభుత్వ ప్రతినిధుల ఛాంబర్ వద్దే బాధితులు ఆందోళనకు దిగడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం కొనసాగింది.

హైదరాబాద్‌లో మళ్లీ చెడ్డీ గ్యాంగ్ కలకలం..

- హైదరాబాద్ మణికొండలో చెడ్డీ గ్యాంగ్ ప్రత్యక్షం- అపార్ట్‌మెంట్‌లో చోరీకి పాల్పడి మహిళపై దాడి- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ముఠా సభ్యుల వీడియోలు- కేసు దర్యాప్తునకు మూడు ప్రత్యేక పోలీస్ బృందాల ఏర్పాటు- సెక్యూరిటీ గార్డుల పాత్రపై ఆరా తీస్తున్న పోలీసులు



హైదరాబాద్,సెప్టెంబర్,28: హైదరాబాద్ నగరంలో మరోసారి చెడ్డీ గ్యాంగ్ కలకలం రేపింది. మణికొండలోని ఒక అపార్ట్‌మెంట్‌లోకి చొరబడిన ఈ ముఠా సభ్యులు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే, నిన్న తెల్లవారుజామున మణికొండలోని ఓ అపార్ట్‌మెంట్‌లోకి చెడ్డీ గ్యాంగ్ సభ్యులు ప్రవేశించారు. నివాసంలోకి చొరబడి దొంగతనానికి పాల్పడుతుండగా, ఒక మహిళ వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో ఆగ్రహించిన దుండగులు ఆమెపై దాడి చేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఆరుగురు సభ్యులు అపార్ట్‌మెంట్‌లోని ఒక బ్లాక్‌లో సంచరిస్తున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. ఈ వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకునేందుకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు, స్థానిక సెక్యూరిటీ గార్డులకు ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలోనూ పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనతో చుట్టుపక్కల అపార్ట్‌మెంట్ల వాసులు భయాందోళన చెందుతున్నారు.

హైదరాబాద్‌లో 24.5% వర్షపాత లోటు!

హైదరాబాద్,సెప్టెంబర్,28: మహా నగరాన్ని ఈ ఏడాది నైరుతి రుతు పవనాలు సీజన్ నిరాశపర్చాయి. ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో మేఘాలు వర్షించలేదు. సాధారణంగా జూన్ తొలి వారంలోనే ప్రవేశించి నగరవాసులకు ఉపశమనం కలిగించే వానలు, ఈసారి కనీస స్థాయిలో కూడా కురవకపోవడం గమనార్హం. భూగర్భ జలాలు పుంజుకోవడానికి అవసరమైన వర్షపాతం జాడే లేకుండాపోయింది. తేలికపాటి జల్లులకే వర్షాకాలం సీజన్ పరిమితమైంది. నైరుతి రుతుపవనాలు నిష్క్రమించే సమయం ఆసన్నమైనా నీటి లోటు మాత్రం తీరలేదు. మరోవైపు ఉష్ణోగ్రతలు సైతం సాధారణం కంటే అధికంగా నమోదు కావడంతో భానుడి ప్రతాపానికి ప్రస్తుత వర్షాకాలంలోనూ ఉక్కపోత తప్పడంలేదు. ఈసారి నగర వాతావరణంలో కనిపిస్తున్న ప్రధాన విచిత్ర పరిస్థితేమిటంటే.. ఆకాశం మబ్బులతో నిండిన సందర్భాలు ఎన్నో ఉన్నా, ఆశించిన స్థాయిలో వర్షం నేలను తాకలేదు. కొన్ని ప్రాంతాల్లో ఒక్కసారిగా భారీ జల్లులు కురిస్తే, సమీప ప్రాంతాల్లో



పొడి వాతావరణం కొనసాగింది. వర్షపాతం అసమాన పంపిణీ కూడా తీవ్ర సమస్యగా పరిణమించింది. ఒక ప్రాంతంలో భారీ వర్షం పడితే, పక్కనే ఉన్న ప్రాంతంలో మాత్రం వాన ఆనవాళ్లే లేకుండా పోయాయి. ఈ నెల చివరి నాటికి రాష్ట్రం మొత్తం వర్షపాతం లోటు 23 శాతానికి చేరగా, మహా నగర పరిధిలో ఏకంగా 24.5 శాతంగా నమోదైంది.

ముంబైలో రూ.14.81 కోట్ల బంగారం పట్టివేత..

న్యూఢిల్లీ,సెప్టెంబర్,28: ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీ బంగారం స్మగ్లింగ్‌ను అధికారులు భగ్నం చేశారు. దుబాయ్ నుంచి వచ్చిన ముగ్గురు ప్రయాణికుల నుంచి సుమారు రూ.14.81 కోట్ల విలువైన 9.40 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. బంగారాన్ని పొడిగా మార్చి, వాటిని ఆహార పదార్థాలలో కలిపి అత్యంత చాకచక్యంగా స్మగ్లింగ్ చేయాలని చూసిన వీరి పన్నాగాన్ని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ), కస్టమ్స్ అధికారులు చిత్తుచేశారు. వివరాల్లోకి వెళితే, సెప్టెంబర్ 23న డీఆర్ఐ ముంబై జోనల్ యూనిట్, కస్టమ్స్ ఎయిర్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఏఐయూ) అధికారులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. దుబాయ్ నుంచి ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ముగ్గురు భారతీయ ప్రయాణికులపై అనుమానంతో వారిని అడ్డగించారు. వారి లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, ప్యాకేజ్డ్ ఫుడ్ ప్రొడక్టులలో బంగారాన్ని దాచినట్లు గుర్తించారు. బంగారాన్ని సన్నని పొడిగా మార్చి, దానిని పాలపొడి, ఓట్స్, వివిధ రకాల పిండి పదార్థాలు, కేక్ మిక్స్, కొబ్బరి పాల పొడి, నూటెల్లా, క్రీమ్ బాక్స్ వంటి ఆహార పదార్థాలలో కలిపారు. ఆహార పదార్థాల రంగు, ఆకృతికి సరిపోయేలా బంగారు పొడిని కలపడంతో గుర్తించడం కష్టంగా మారింది. అయితే, అనుమానం రావడంతో, నిశితంగా పరిశీలించిన అధికారులు వారి నుంచి సుమారు 33.50 కిలోల మిశ్రమ ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.



అనంతరం ఈ మిశ్రమాల నుంచి బంగారాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో జాగ్రత్తగా వేరు చేశారు. మొత్తం 9.40 కిలోల 24 క్యారెట్ల (99.99% స్వచ్ఛత) విదేశీ బంగారం లభించినట్లు అధికారులు ధ్రువీకరించారు. దీని మార్కెట్ విలువ రూ.14.81 కోట్లు ఉంటుందని, ఈ స్మగ్లింగ్ ద్వారా ప్రభుత్వానికి దాదాపు రూ.5.9 కోట్ల మేర పన్ను ఎగవేసేందుకు ప్రయత్నించారని తెలిపారు. అధికారుల విచారణలో నిందితులు తాము ఒక వ్యవస్థీకృత స్మగ్లింగ్ ముఠా కోసం క్యారియర్లుగా పనిచేస్తున్నట్లు అంగీకరించారు. వారిని కస్టమ్స్ చట్టం, 1962 కింద అరెస్ట్ చేసి, తదుపరి విచారణ కొనసాగిస్తున్నారు. ఈ స్మగ్లింగ్ పద్ధతి అత్యంత అధునాతనమైనదని, దీని వెనుక ఉన్న సూత్రధారులను పట్టుకునేందుకు దర్యాప్తు ముమ్మరం చేశామని అధికారులు వెల్లడించారు.

పాక్‌లో అజర్‌బైజాన్ యువతిపై సామూహిక అత్యాచారం



లాహోర్: పాకిస్థాన్‌లోని లాహోర్‌లో అజర్‌బైజాన్‌కు చెందిన 20 ఏళ్ల యువతిపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. వ్యాపార పనుల కోసం పాకిస్థాన్‌కు వచ్చిన ఆమెను ఇద్దరు మహిళలు కేఫ్‌కు తీసుకెళ్లగా.. అక్కడ ముగ్గురు పురుషులు వారిని కలిశారు. అనంతరం ఆ యువతిని కారులో తీసుకెళ్లి ఓ ఫ్లాట్‌లో ఈ దారుణానికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. పోలీసు అధికారి అంజుమ్ బషీర్ తెలిపిన వివరాల ప్రకారం.. బాధిత యువతి సుమారు రెండు వారాల క్రితం అజర్‌బైజాన్ రాజధాని బాకు నుంచి పాకిస్థాన్‌కు వచ్చింది. లాహోర్‌లోని రాయ్‌విండ్ ప్రాంతంలో ఉంటోంది. సెప్టెంబర్ 25న రాత్రి సుమారు 11 గంటలకు ఇద్దరు మహిళలు ఆమెను డిఫెన్స్ హౌసింగ్ అథారిటీ (డీహెచ్ఏ)ప్రాంతంలోని ఓ కేఫ్‌కు తీసుకెళ్లారు. కొద్దిసేపటి తర్వాత ముగ్గురు పురుషులు అక్కడికి వచ్చారు. కేఫ్‌లో సమయం గడిపిన అనంతరం యువతిని ఆమె నివాసానికి కారులో తీసుకెళ్తామని ఆ ముగ్గురు పురుషులు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఆమెను మరో ఫ్లాట్‌కు తీసుకెళ్లి మత్తు పదార్థం ఇచ్చారని,అనంతరం లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఆరోపించింది. అక్కడి నుంచి ఆమెను లాహోర్‌లోని ఘాజీ ఇంటర్‌చేంజ్ సమీపంలో వదిలి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. నిందితులు యువతి ఐఫోన్‌ను కూడా తీసుకెళ్లినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముగ్గురు అనుమానితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

నిజామాబాద్ జిల్లాలో విజయవంతంగా ముగిసిన ఉల్లాస్ పరీక్ష మహిళా అభ్యాసకుల నుంచి విశేష స్పందన





ఆర్మూర్ విలేఖరి సెప్టెంబర్ 28 (డీకే చాటింపు): నవ భారత అక్షరాస్యత కార్యక్రమం"అమ్మకు అక్షరమాల" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పరీక్ష నిజామాబాద్ జిల్లాలో ఆదివారం విజయవంతంగా నిర్వహించ బడింది. జిల్లాలోని వివిధ పరీక్షా కేంద్రాల్లో అభ్యాసకులు, ముఖ్యంగా మహిళలు, పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా హాజరై పరీక్ష రాశారు.జిల్లాలో 31,702 మంది అభ్యాసకులను లక్ష్యంగా పెట్టుకుని నిర్వహించిన ఈ పరీక్షను వయోజన విద్యాశాఖ మరియు డి ఆర్ డి ఎ మెప్మా సమన్వయంతో నిర్వహించారు. గుర్తించిన ప్రభుత్వ పాఠశాలలు మరియు ఇతర పరీక్షా కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేపట్టి, అభ్యాసకుల కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షను నిర్వహించారు. అదనపు కలెక్టర్ భుజంగ రావుబోర్గాం (P) పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. అభ్యాసకులతో మాట్లాడి పరీక్షా ఏర్పాట్లు, హాజరు మరియు వారికి కల్పించిన సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. మేయర్ ఉమారాణి, మాణిక్ భవన్, బోర్గాం (P) మరియు గర్ల్స్ హైస్కూల్, కోటగల్లిలోని పరీక్షా కేంద్రాలను సందర్శించి FLNAT పరీక్ష నిర్వహణను పరిశీలించారు. మహిళా అభ్యాసకులు ఉత్సాహంగా పరీక్షకు హాజరు కావడం పట్ల వారు అభినందనలు తెలిపారు. డి ఆర్ డి ఓ పిడి సాయన్న , వయోజన విద్య ఉపసంచాలకులు ఏ. పురుషోత్తం నాయక్ ఉపసంచాలకులు మరియు జిల్లా అధికారులు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. కుటుంబ బాధ్యతలు, వయస్సు వంటి కారణాలను అధిగ మించి మహిళలు ఉత్సాహంగా పరీక్షకు హాజరు కావడం ఖూఖూఖూ కార్యక్రమం పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు.Each One Teach Five స్ఫూర్తితో అక్షరాస్యతను ప్రతి కుటుంబానికి, ప్రతి గ్రామానికి చేరువ చేయడమే ఖూఖూఖూ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. అక్షరాస్యతతో పాటు అభ్యాసకుల్లో ప్రాథమిక సంఖ్యా పరిజ్ఞానం, రోజువారీ జీవితానికి అవసరమైన జ్ఞానం మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహద పడుతుందని పేర్కొన్నారు.

చీఫ్ ఎలక్షన్ కమిషనర్

రాజీనామా చేయాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ



నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 28 (డీకే చాటింపు): ఓటర్ల నమోదు తొలగింపు లో భాగంగా ఎస్ఐఆర్ ద్వారా పెద్ద కుట్ర జరుగుతుందని దీనికి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అదే విధంగా బిజెపి సూత్రధారిని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. నగరంలో కాంగ్రెస్ భవన్ నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ తీశారు. ర్యాలీలో బిజెపి మరియు సీఈవో కుమ్మక్కయ్యారని ప్రతికూల ఓట్లను తొలగిస్తున్నారని నినాదాలు చేశారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్దకు చేరుకుని దిష్టిబొమ్మను దహనం చేశారు. ర్యాలీలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, నుడ చైర్మన్ కేశ వేణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాహర్ బిన్ హమ్దాన్ , రామకృష్ణ, రత్నాకర్, గడుగు గంగాధర్, తారాచంద్ నాయక్, మీసాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ఎన్నికల కమిషనర్ ఏకపక్ష విధానాలపై కందుకూరులో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ



మహేశ్వరం, సెప్టెంబర్ 28 (డీకే చాటింపు) ఏఐసీసీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో ఓటర్ల జాబితా సవరణ పేరిట కాంగ్రెస్ పార్టీ అనుకూల ఓట్లను తొలగిస్తున్న కేంద్ర ఏకపక్ష విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సామ నర్సింహారెడ్డి గార్డెన్స్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ఈ నిరసన ర్యాలీకి ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ కోఆర్డినేటర్ సచిన్ సావంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఓటర్ల జాబితాను సవరించాల్సిందిపోయి, అధికార పార్టీకి అనుకూలంగా ఈసీ ఏకపక్షంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీ కిచెన్నగారి లక్ష్మారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ భీమ్ భరత్, కాంగ్రెస్ మీడియా కమిటీ మాజీ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణ రెడ్డి, ఎల్బీ నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాంమోహన్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, నాయకులు రాచమల్ల సిద్దేశ్వర్, తీగల అనిత హరినాథ్ రెడ్డి, శేఖర్ గౌడ్, ఏనుగు జంగా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు రాణప్రతాప్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సరికొండ పాండు, అలాగే పలువురు మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సర్పం

బి బార్లకు నోటిఫికేషన్ జారీ

-మహబూబ్ నగర్,దేవరకద్ర, మద్దూర్,మక్తల్ లో 2 బి బార్ల ఏర్పాటు... -వచ్చేనెల 12వరకు దరఖాస్తుల స్వీకరణ... -దరఖాస్తు రుసుం లక్ష రూపాయలు... -వచ్చే నెల16న లక్కీ డ్రా... -నారాయణపేట ఎక్సైజ్ సీఐ సైదులు...



నారాయణపేట,(డీకే చాటింపు): ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎ. విజయభాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు,జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎమ్.సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఎక్సైజ్ (గ్రాంట్ ఆఫ్ వైసెక్స్ ఆఫ్ సెల్లింగ్ బై బార్ అండ్ కండీషన్స్ ఆఫ్ లైసెన్స్)రూల్స్ 2005 ప్రకారం మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్,మద్దూర్,మక్తల్ దేవరకద్ర మున్సి మున్సిపాలిటీల్లో 2బీ బార్ల ఏర్పాటుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నారాయణపేట ఎక్సైజ్ సీఐ సైదులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దరఖాస్తు రుసుం లక్ష రుపాయలు(తిరిగి చెల్లించబడదు)చలాన్ లేదా డి.డి రూపంలో డిపిఈఓ మహబూబ్ నగర్ పేరున చెల్లించాలి.ఎక్సైజ్ టాక్స్ స్లాబుల వివరాలు ఇలా ఉన్నాయి.మహబూబ్ నగర్ మున్సిపాల్ కార్పొరేషన్లలో రూ. 42లక్షలు. దేవరకద్రలో రూ. 30 లక్షలు. మద్దూర్ లో రూ. 30లక్షలు.మక్తల్ లో రూ. 30 ఉంది.ధరఖాస్తుల స్వీకరణ ఈనెల 28 (సోమవారం)నుంచి ప్రారంభమైంది.ధరఖాస్తుల ఫారాల దాఖలుకు ఆఖరు తేది వచ్చేనెల12.లక్కీ డ్రా వచ్చేనెల16 జరుగుతుందని తెలిపారు.ధరఖాస్తులు స్వీకరించు ప్రదేశాలు.. కమీషనర్,ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం, హైదాబాద్.డిప్యూటీ కమిషనర్,మహబూబ్ నగర్, డిపిఈఓ మహబూబ్ నగర్. దరఖాస్తులు అన్ని పనిదినాల్లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడును. ధరఖాస్తు ఫారాలు ప్రొహిబిషన్,ఎక్సైజ్ కార్యాలయాల్లో లభించును. ధరఖాస్తుదారులు ధరఖాస్తులో ఆధార్,పాన్ కార్డ్ జోరాక్స్ లతో పాటు(3) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను జతచేసి సమర్పించాలి.పూర్తి వివరాల కోసం 8712658872 నంబర్ ను సంప్రదించాలని నారాయణపేట ఎక్సైజ్ సీఐ సైదులు తెలిపారు.

ఏపీలో కొత్త పొత్తులు

విజయవాడ, : ఏపీలో కమ్యూనిస్టులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో జత కడతారా? అందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రెండువైపుల నుంచి చర్చలు మొదలయ్యాయా? రెండు వైపులా ఇది అవశ్యమా? పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం ఉంది. ఎన్డీఏలో తెలుగుదేశంతో పాటు జనసేన భాగస్వామ్య పక్షాలు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో బిజెపి ఉంది. వైసిపి ఒంటరి పోరాటం చేస్తోంది. జాతీయస్థాయిలో ఇండియా కూటమి లో కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో తటస్థ వైఖరి అనుసరిస్తోంది. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించి బిజెపి విషయంలో సానుకూలంగా ఉంది. కంటే వామపక్షాలతో పొత్తు పెట్టుకోవడమే మేలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా సిపిఎం జగన్ విషయంలో సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.

ఓం నమఃశివాయ..!

ప్లాస్టిక్ రహిత దేవాలయం దిశగా మరో ముందడుగు

98 స్టీల్ ప్లేట్లు, 45 జ్యూట్ బ్యాగ్ లు, 98 స్టీల్ గ్లాసుల విరాళం అందించిన జాగృతి అభ్యుదయ సంఘం



ఎల్బీనగర్, సెప్టెంబర్ 28 (డీకే చాటింపు) వనస్థలిపురం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానంలో భక్తుల ఆరోగ్యం, సౌకర్యం, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం లక్ష్యంగా ఒక ఆదర్శప్రాయమైన సేవా కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ శ్రీ భావన శ్రీనివాస్ గారు, తమ కార్యవర్గ సభ్యులతో కలిసి దేవస్థానంలో నిర్వహించే అన్న ప్రసాద వితరణకు 98 స్టీల్ ప్లేట్లు, 45 జ్యూట్ బ్యాగ్ లు, 98 స్టీల్ గ్లాసులను విరాళంగా అందజేశారు. "దేవుడికి సమర్పించే నైవేద్యం పవిత్రమైనది. ఆ అన్న ప్రసాదాన్ని అందించే విధానంలో కూడా పరిశుభ్రత, ఆరోగ్యం, ప్రకృతి పరిరక్షణ ఉండాలి" అనే గొప్ప ఆలోచనతో ఈ విరాళాన్ని అందించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారుల సమక్షంలో ఇకపై దేవస్థాన ప్రాంగణంలో హానికారక ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించి, ప్లాస్టిక్ రహిత దేవాలయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది.

ప్రకృతి పరిరక్షణే నిజమైన ధర్మం

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ బి. సురేష్ గారు, డాక్టర్ కె. విజయ్ కుమార్ గారు తమ ప్రసంగాలతో కార్యక్రమానికి ఆత్మీయతను, సామాజిక స్పృహను జోడించారు. డాక్టర్ బి. సురేష్ గారు మాట్లాడుతూ, మనిషి ఆరోగ్యం ప్రకృతితో ముడిపడి ఉందని, ప్రకృతిని కాపాడుకోవడం అంటే మన భవిష్యత్ తరాలను కాపాడుకోవడమేనని వివరించారు. మన పూర్వీకులు ప్రకృతిని దేవతా స్వరూపంగా భావించి, చెట్లు, నదులు, భూమి, పంచభూతాలను గౌరవిస్తూ జీవించిన విధానాన్ని ఆయన గుర్తుచేశారు. మన సనాతన ధర్మంలో ప్రకృతిని ఆరాధించడం ఒక ఆచారం మాత్రమే కాదని, ప్రకృతితో సమతుల్యంగా జీవించడమే జీవన విధానమని ఆయన పేర్కొన్నారు. అందువల్ల ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పునర్వినియోగించగల వస్తువులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. డాక్టర్ కె. విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలతో పాటు, అది మన రోజువారీ జీవితంలో ఆరోగ్యపరంగా కలిగించే దుష్ట ప్రభావాలను వివరించారు. "దేవాలయం అనేది కేవలం ఆధ్యాత్మిక కేంద్రం మాత్రమే కాదు... సమాజానికి మంచి మార్గాన్ని చూపించే పవిత్ర ప్రదేశం. ఒక దేవాలయం ప్లాస్టిక్ రహితంగా మారితే, అక్కడికి వచ్చే వేలాది మంది భక్తుల్లో కూడా పర్యావరణంపై అవగాహన పెరుగుతుంది" అని ఆయన పేర్కొన్నారు. భక్తులకు అన్నప్రసాదం అందించే కార్యక్రమానికి తిరిగి వాడుకునే స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, బ్యాగ్ లు అందించడం ద్వారా పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ అనే మూడు మంచి సందేశాలను ఒకేసారి సమాజానికి అందించారని ఆయన అభినందించారు.

భావన శ్రీనివాస్ గారి సేవలకు అభినందనలు

ఈ సందర్భంగా జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షులు శ్రీ భావన శ్రీనివాస్ గారు చేస్తున్న సమాజహిత కార్యక్రమాలను ముఖ్య అతిథులు ప్రత్యేకంగా కొనియాడారు. సమాజంలో మార్పు రావాలంటే కేవలం మాటలు సరిపోవని, ఆచరణ ద్వారా మార్పుకు నాంది పలకాలని భావన శ్రీనివాస్ గారు ఆచరణలో చూపిస్తున్నారని వారు ప్రశంసించారు. సమాజ శ్రేయస్సు, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యకరమైన జీవన విధానం, సనాతన విలువల పరిరక్షణ వంటి అంశాలను కలుపుకొని సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. 98 స్టీల్ ప్లేట్లు, 98 స్టీల్ గ్లాసులు సంఖ్యలో చిన్నదిగా కనిపించినా, వాటి వెనుక ఉన్న ఆలోచన మాత్రం ఎంతో గొప్పదని పలువురు అభిప్రాయపడ్డారు. ఒక ప్లాస్టిక్ వస్తువుకు ప్రత్యామ్నాయంగా ఒక స్టీల్ వస్తువును ఉపయోగించడం ద్వారా ప్రారంభమయ్యే మార్పు, భవిష్యత్తులో ఒక ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి బలమైన పునాది అవుతుందని ఈ కార్యక్రమం చాటి చెప్పింది. సేవలోనే సంతృప్తి... సమాజ హితంలోనే నిజమైన ఆనందం. భక్తులకు అన్నప్రసాదం అందించే పవిత్ర కార్యక్రమానికి ఉపయోగపడే వస్తువులను విరాళంగా అందించడం ద్వారా భావన శ్రీనివాస్ గారు మరియు జాగృతి అభ్యుదయ సంఘం తమ సేవా భావాన్ని మరోసారి చాటుకున్నారు. "మన కోసం మాత్రమే కాకుండా... మనతో పాటు సమాజం, ప్రకృతి, రాబోయే తరాల కోసం కూడా ఆలోచించాలి" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం అందించింది. దేవుడి సన్నిధిలో జరిగిన ఈ సేవా కార్యక్రమం ద్వారా భక్తి, సేవ, ప్రకృతి పరిరక్షణ, ఆరోగ్యం, సనాతన విలువలు ఒకే వేదికపై కలిసినట్లయింది. ఈ కార్యక్రమం ద్వారా వనస్థలిపురం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానం ప్లాస్టిక్ రహిత దేవాలయంగా ముందుకు సాగాలని, మరిన్ని దేవాలయాలు మరియు సామాజిక సంస్థలు కూడా ఇదే మార్గాన్ని అనుసరించాలని ఆకాంక్షించారు. తదుపరి భక్తులకు, మామిడి,తులసి మొక్కలను అతిథుల చేతుల మీదుగా అందించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ఆదాని గ్రూప్ సహకారంతో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జునస్వామి ఆలయ కమిటీ ధర్మకర్తలు గౌ॥ అధ్యక్షులు గాండ్ల అంజయ్య, అధ్యక్షులు ఉప్పు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఆర్.పురుషోత్తం, ఎ.రామిరెడ్డి, బి.నరేందర్, శీనయ్య, మహేష్, దిలీప్ రాజన్, సత్యమూర్తి, వీరప్ప, అశోక్, పావని, మనోహర్ రెడ్డి, సురేష్, వీరేశలింగం, మోహన్ వంశీ, జాగృతి అభ్యుదయ సంఘం ప్రతినిధులు భావన శ్రీనివాస్, శ్రీరంగనాథ్, యాదా రామలింగేశ్వరరావు, ప్రియాంక, ఓబులేష్ యాదవ్, గుద్దేటి నర్సింహులు, మరియు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మధురపురి కాలనీ వర్షపు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి: బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి..

రూ.40 లక్షలతో ప్రతిపాదించిన 600 ఎంఎం స్ట్రామ్ వాటర్ పైప్‌లైన్ పనులకు జోనల్ కమిషనర్ సానుకూల స్పందన..



ఎల్బీనగర్, సెప్టెంబర్ 28 (డీకే చాటింపు) గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని మధురపురి కాలనీ రోడ్ నెంబర్ 2 వద్ద వర్షాకాలంలో వర్షపు నీరు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు, వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ గడ్డిఅన్నారం డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి గారు మధురపురి మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎల్.బీ.నగర్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో (ఐఏఎస్) ని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. మధురపురి కాలనీ రోడ్ నెంబర్ 2 వద్ద వర్షాకాలంలో వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల స్థానిక వ్యాపారులు, కాలనీ వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం గతంలో కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో సంబంధిత అధికారులతో పలుమార్లు చర్చించడంతో పాటు, నూతన 600 ఎంఎం స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం చేపట్టాలని అనేకసార్లు లిఖితపూర్వకంగా వినతిపత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు.ఈ పనులకు సంబంధించి సుమారు రూ. 40 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధమైనప్పటికీ, ఇప్పటివరకు శాంక్షన్ మరియు టెండర్ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.ప్రతి వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులకు అనుమతులు మంజూరు చేసి, టెండర్లు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌ను కోరారు.బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి విజ్ఞప్తిపై జోనల్ కమిషనర్ వికాస్ (ఐఏఎస్) వెంటనే స్పందించి, సంబంధిత అధికారులకు పనుల శాంక్షన్ మరియు టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మధురపురి మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. కాలనీ ప్రజలు మరియు వ్యాపారుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్న బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేష్, సభ్యులు సంజయ్ జాదవ్, జాజు, సైకాంత్, ఖలీం, విజయ్ భాస్కర్, వెంకటస్వామి, అశోక్, హనుమంతరావు, మధుసూదన్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాది దారుల నుండి 36 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 28 (డీకే చాటింపు): ఈ రోజు నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోపోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించా ల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందనిఅన్నారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
మంగళవారం, సెప్టెంబర్,29, 2026

అమెరికా అసలు లక్ష్యం

చమురు నిక్షేపాలు..!

లాటిన్ అమెరికాలోని వెనిజులా ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితిలో ఉంది. కారకాస్‌పై దాడి చేసిన అమెరికా నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి తీసుకుపోయింది. నార్కో టెర్రరిస్టు అని అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపె ట్టింది.తాను వెనిజులా అధ్యక్షుడినని, ఎలాంటి నేరం చేయలేదని మదు రో కోర్టులో చెప్పాడు. తదుపరి ఏం జరుగుతుందో తెలియదు. తామే వెనిజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటించాడు. ఏ న్యాయశా స్త్రంలో నూ ఒక దేశాన్ని మరో దేశం నడిపించటం గురించి మనకు కనపడదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. తమకు సహకరించకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను బెదిరించాడు.ఆర్థిక, రాజకీయ "సంస్కరణలు" చేపట్టాలని, అందుకు వెనిజులా పూర్తిగా సహకరిస్తుందంటూ విదేశాంగ మంత్రి మార్కో రూబియోను ట్రంప్ ఆదేశించాడు. ఒక పెద్ద బృందం అక్కడికి వెళ్లనుందని సలహాదారు స్టీఫెన్ మిలర్ చెప్పాడు. దీనంతటిఅసలు ఉద్దేశం వెనిజులా లోని చమురు నిక్షేపాలను ఆక్రమిం చుకోవడం.అమెరికా చర్యను ఐరాస ఖండించింది. ప్రపంచ ప్రజాస్వా మ్యానికి మాతృమూర్తి వంటిది భారత్ అనిచెబుతున్న ప్రధాని నరేంద్ర మోడీఈ దుర్మార్గాన్ని ఖండించకుండా మౌన ముద్ర దాల్చారు. తాను భారత్‌పట్లసంతోషంగా లేనినట్రంప్ ప్రకటించాడు. అతగాడిని "సంతుష్టీ కరించేందుకే" మౌన దౌత్యమా! మొత్తానికి మోడీ అమెరికా పట్ల వ్యవహరిస్తున్న తీరు అలీన విదేశాంగ విధానానికి పూర్తి వ్యతిరేకమైనది. మదురోను ఎలా పట్టుకున్నారు, అందుకు అనుసరించిన పద్ధతేమిటి అనేఅంశాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉ ంది. కొన్ని నెలల పాటు మదురో నివశించే భవనం లాంటిదే ఒకటి ఏర్పాటు చేసి రెక్కీ నిర్వహించారని, మదురో సిబ్బందిని ప్రలోభపెట్టి వివరాలు తెలు సుకున్నట్లు చెబుతున్నారు. అపహరణ సమయ ంలో జరిగిన ప్రతిఘటనలో 80 మంది మరణిం చారని, వారిలో 32 మంది క్యూబన్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ప్రస్తుతం అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డెల్సీ రోడ్రిగజ్, ఆమె సోదరుడు జార్జి ఇద్దరూ వామపక్ష గెరిల్లా కుటుంబం నుంచి వచ్చిన వారే. మదురో పాలకుడైతే జార్జి విధానాల రూపకల్పనలో భాగస్వామిగా ఉన్నాడు. వారి తండ్రి జార్జి ఆంటోనియో రోడ్రిగజ్ 1970వ దశకంలో వెనిజులా నిరంకుశత్వాన్ని వ్యతిరేకిం చిన గెరిల్లా పోరాట యోధుడు. అతన్ని పట్టుకొని పోలీసులు కస్టడీలో చంపివేశారు. డెల్సీ అమెరికా విదేశాంగ మంత్రితో సంబంధాలు కలిగి ఉన్నారనే వార్తలు వచ్చాయి. ఇవి ఛావెజ్ అభిమానుల్లో అనుమానాలు రేకెత్తించటానికి ఎత్తుగడగా వ్యాపింపచేసినవి కూడా కావచ్చు. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతి సూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించిన ఉదంతాలు కోకొల్లలు. అది సమర్థించని నియంతలు లే రు, మారణకాండ లేదు. తమ దారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభ మాత్రమే అని మదురో అపహరణ తరువాత ట్రంప్ చెప్పడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో, ప్రపంచా నికి ఎలాంటి ముప్పురానుందో! రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ హిట్లర్ యూదుల మారణకాండకు పాల్పడినా, అనేక దేశాలను ఆక్రమించుకోవటం ప్రారంభించినా "ప్రజాస్వామిక ముసుగు" వేసుకు న్న దేశాలేవీ అడ్డుకోలేదు, అమెరికా ఆయుధాలు కూడా అందించింది. సోవియట్ కమ్యూనిస్టుల మీదకు వెళ్లినపుడు సోషలిస్టు వ్యవస్థను అంతం చేస్తాడని కమ్యూనిస్టు వ్యతిరేకులందరూ ఆనందించారు. ఉక్కు మనిషి స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించి చుక్కలు చూపించిన తరువాత హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరు ? తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. అది అక్కడితోనే ఆగదు. రెండవ ప్రపంచ యుద్ధంతో భౌతిక వలసలు సాధ్యం కాదని గ్రహించిన సామ్రాజ్యవాదులు ప్రపంచీకరణ పేరుతో మార్కెట్లను స్వాధీనం చేసుకొనేందుకు చూశారు. అది కూడా సాధ్యం కాదని అనుభవం తేల్చింది. అందుకుగాను అంతకు ముందు నాటి ఆక్రమణలు మినహా మరో మార్గం లేదని, గతంలో తమ పెరటి తోటగా పరిగణించిన లాటిన్ అమెరికాతోనే ప్రారంభం అని వెనిజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్‌లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్యవాదంగా చరిత్రలో నమోదైంది. ప్రస్తుతం ప్రపంచంలో అస్థిర పరిస్థితి రోజు రోజుకూ పెరుగుతున్నట్లుగా ఉంది.

విలేకరులు కావలెను
రాజకీయ సంచలనాలకు ప్రతీకగా నిలిచిన
డీకే చాటింపు
తెలంగాణ దినపత్రిక
డీకే సారధ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.
సంప్రదించండి :
సెల్ : 9603754136 - 7386287837

జిల్లా గ్రంధాలయ సంస్థ లైబ్రేరియన్ తారకం పదవీవిరమణ





నిజామాబద్ ప్రతినిధి సెప్టెంబర్ 28(డికే చాటింపు): నగరంలోని జిల్లా గ్రంధాలయ సంస్థ లైబ్రరియన్ బంగారం తారకం పదవీ విరమణ కార్యక్రమం ఆదివారం నగర శివారున బోర్గం(పి) పద్మశాలి సంఘం ఫంక్షన్ హాలులో అట్టహసంగా జరిగింది. వక్తలు మాట్లాడుతూ తారకం బంగారం లాంటి లైబ్రరియన్ అని, యాదృచికంగా ఆయన పేరులోనూ బంగారం వుందని కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవం నాడు పుట్టిన ఆయన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలనుకున్నా, పరిస్థితుల ప్రభావంతో గ్రంథపాలకుడిగా మారి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పలుచోట్ల పనిచేశా రన్నారు.మొట్టమొదటగా మెదక్ జిల్లా చేగుంటలో వృత్తి బాధ్యతలు చేపట్టి విధి నిర్వహణలో కచ్చితత్వం పాటించిన తారకం మిగతా సిబ్బందికీ ఆదర్శంగా నిలిచారన్నారు. పనిచేసిన ప్రతి చోటా ఎవరిని నొప్పించక తానొవ్వక తీరుగా వ్యవహా రించిన తారకం పలువురి మన్ననలు పొందారని వక్తలు ప్రస్తావించారు. కార్యక్రమానికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా సంస్థ కార్యదర్శి శ్రీలత పాల్గొన్నారు.మాజీ గ్రంధాలయ చైర్మన్లు మార చంద్రమోహన్, శ్రీనివాస్ యాదవ్,నూడా మాజీ చైర్మన్ ఈగ సంజీవరెడ్డి, నిజామాబాద్ మాజీ ఎంపిపి భూమారెడ్డి, బర్దిపూర్ విండో చైర్మన్ కొసరాజు రామకృష్ణ, మల్లాపూర్ రాము,బాల్య స్నేహితులు నవాల్కర్ శ్రీధర్ రావు, కోటగిరిమురళి,గ్రామస్తులు,నాయకులు,తారకం కుటుంబ సభ్యులు,మిత్రులు, శ్రేయోభిలాషులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వద్ద

బిజెపి కార్పొరేటర్ల ధర్నా



నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 28(డీకే చాటింపు): నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో డివిజన్ల వారీగా నిధులు కేటాయింపులు జరగడంలేదని ప్రభుత్వం నగరం పట్ల వివక్ష చూపుతుందని బిజెపి కార్పొరేటర్లు ధర్నా చౌక్ లో ధర్నాకు దిగారు. అధికారులు కూడా నగరంలో సరియైన పర్యవేక్షణ చేయకపోవడంతో అభివృద్ధి కుంటు పడిందని సోమవారం కార్పొరేషన్ ముందు బిజెపి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ బిజెపి జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు ధర్నా కార్యక్రమం చేపట్టారు. బిజెపి కార్పొరేటర్లు ఉన్న ఏరియాలలో నిధులు కేటాయింపులో వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డివిజన్లో అభివృద్ధి శూన్యమని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా కార్పొరేటర్లు ప్రజలు మున్సిపల్ కార్యాలయం వైపు ఒక్కసారిగా దూసుకొచ్చారు. పోలీసులు వారిని కార్యాలయంలోకి వెళ్లకుండా నివారించారు. భగీరథ నీటి పైపు లైన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఏళ్ల తరబడి నడుస్తున్న అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వం మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని దుయ్యబట్టారు. ధర్నా కార్యక్రమంలో నగరంలోని బిజెపి కార్పొరేటర్లు మారంపల్లి మోహన్ ,చింత ప్రసూన,వీరమాచనేని ప్రమోద్ కుమార్ ,యదాల నరేష్ ,గోపిడి ప్రవంతి రెడ్డి (డీజ్రీ ఫ్లోర్ లీడర్), నిర్మల శ్రవణ్ కుమార్ ,మరం పవన్ కుమార్,పంచరెడ్డిఅనిత, గంధం మమత, పసునూరి రమేష్ ,నాగొల్ల లక్ష్మీ నారాయణ,న్యాలంసునీత ,పులగం సాయి వైష్ణవి,మేకల విజయ,ఇ.సుమిత్రాదేవి , చింతకాయలరాజేందర్ , బంటు రాము, అర్చన కల్వే, మల్కాయి మహేందర్, బంటు ప్రీతి,అర్రం సుధీర్ కుమార్, దాత్రిక రేవతి, దాంవల్లి జ్యోతి,బెల్లాల్ల శంకర్ రెడ్డి,బట్టురాఘవేందర్,బొబ్బిలి సువర్ణ,ప్రసన్న సామల, కులకర్ణి జగదీష్ కుమార్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు





నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27(డీకే చాటింపు): తెలంగాణవాది, స్వాతంత్ర్య పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నగర మేయర్ కూరగాయల ఉమారాణి, అదనపు కలెక్టర్ భుజంగరావు, బీ.సి, పద్మశాలి కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు వినాయకనగర్ లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తుది శ్వాస వరకు అంకితభావం, నిజాయితీగా కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలోనే కాకుండా దేశ స్వాతంత్ర్య పోరాటం లోనూ పాల్గొన్నా రని, చట్టసభల్లో గళమెత్తి తన పదవులను తృణ ప్రాయంగా వదులుకున్న త్యాగశీలి అని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ, తెలంగాణ ప్రజల అభ్యున్నతిని కాంక్షిస్తూ కొండా లక్ష్మణ్ బాపూజీ కొనసా గించిన పోరాటం స్ఫూర్తి దాయకం అన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయి కుమార్, పద్మశాలి సంఘాల నాయకులు గుజ్జ రాజేశ్వరి, బీసీ నాయకులు మాయావార్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 30న కృషి విజ్ఞాన కేంద్రంలో

కిసాన్ మేళా:జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి (డీకే చాటింపు)రైతులకు వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత, ప్రభుత్వ పథకాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని బెల్లంపల్లిలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 30న ఉదయం 9 గంటలకు కిసాన్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పంటల సాగులో నూతన పద్ధతులు, ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, వ్యవసాయ నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తారని తెలిపారు. వ్యవసాయ పథకాలు, ఆధునిక సాగు విధానాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలపై కళారూపాల ద్వారా వివరించడం జరుగుతుందని, జిల్లాలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కిసాన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

భగత్ సింగ్ ఆశయ బాటలో

నేటి యువత పయనించాలి...



బెల్లంపల్లి (డీకే చాటింపు)బెల్లంపల్లి పట్టణం లో సోమవారం భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ నందర్భంగా ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి, నబ్బని రాజేంద్రప్రసాద్,ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎఐఎఫ్టివై రాష్ట్ర ఉపాధ్యక్షులు పసులేటి వెంకటేష్ లుపట్టణంలోని రామ టాకీస్ సెంటర్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగ 119 వ జయంతి గణంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి,బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి,నూనూగు మీసాల చిన్న వయసులోనే రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ పార్లమెంటు పైన బాంబుల వర్షం కురిపించి చిరునవ్వులు చిందిస్తూ ఉరికొయ్యలను ముద్దాడుతూ ఇంక్విలాబ్ నినాదాన్ని దేశ యువతకు ప్రజలకు అందించి యువతను విప్లవ బాటలో పయనించాలని, బానిసత్వాన్ని ఎదిరించాలని,బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి పారద్రోలే వరకు విశ్రమించొద్దని నినదించిన, యువతరానికి స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్ అన్నారు ఈకార్యక్రమంలో ఎంసిపిఐ(యు) పార్టీ పట్టణకార్యదర్శి ఆరెపల్లి రమేష్, తోగరి రాహుల్,, సంజయ్, సునీత్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలిల ముద్దుబిడ్డ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి



ఆర్మూర్ విలేకరి సెప్టెంబర్ 27(డీకేచాటింపు)..... ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది పద్మశాలిల ముద్దుబిడ్డ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 111వ జయంతి సందర్భంగా నందిపేట పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలిన వ్యక్తి, బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తిగా వారు కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి అధ్యక్షులు చందన్ గంగాధర్ మాన్పూర్ భూమేష్, బొడ్డు రాజశేఖర్,బాల గంగాధర్, తిరుమల జనార్ధన్, చిల్మెల విట్టల్ హనుమాన్లు, దంతాల ఆనంద్, తాళ్ల ప్రకాష్ చింత శ్రీనివాస్,సాగర్, శ్రీను, తాళ్ల ధర్మపురి,సుధాకర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పి. ఎం. పి ఆధ్వర్యంలో మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి



ఆర్మూర్ విలేకరి సెప్టెంబర్ 27 (డీకేచాటింపు)నిజామాబాదు జిల్లాలో తెలంగాణ ఆత్మగౌరవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిప్రదాత శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులుపులగం మోహన్ గారుతరపున ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులుఅర్పించారు ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సత్యనారాయణ కోశాధికారి పురుషోత్తము జిల్లా జాయింట్ సెక్రటరీ రాములు జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్ రెడ్డి నాగేష్ నరసయ్య రమేష్ సాయిలు మరియు భూమేష్ గౌడ్ గారు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జెండా జాతర



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28(డీకే చాటింపు):నగరంలోని గోల్ హనుమాన్ వద్ద కల జెండా బాలాజీ మందిరంలో అత్యంత వైభవంగా జెండా జాతర కార్యక్రమం ప్రారంభమైంది. జెండా జాతరలో నగర ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ,ఆలయ ఈవో ఆంజనేయులు, పూజారి నాగరాజాచార్యులు అజయ్ సంగ్వాయ్ లు పూజలు నిర్వహించి జాతరను ప్రారంభించారు. ప్రతి సంవత్సరం జండా జాతర వినాయక నిమజ్జనం మరుసటి రోజు ప్రారంభమవుతుంది. జెండాను ప్రజల దర్శనార్థం పూలాంగ్ ప్రాంతంలో కొన్ని రోజులు వుంచుతారు. తరువాత డిచ్ పల్లి మండలం బర్థిపూర్ లో మరి కొన్ని రోజులు ఉంటుంది.గత 12 రోజులుగా నగర ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల వారు వచ్చి ఈ జెండా బాలాజీ మందిరంలో ముడుపులు చెల్లించు కున్నారు. ముడుపులు తిరుమల వరకు చేరుకుంటాయని గతంలో భక్తులు తిరుమల వెళ్లాలంటే ఎన్నో కష్టాలు ఎదుర్కొనే వారని భక్తుడు సావల్కర్ శ్రీధర్ రావు తెలిపారు. తిరుమల వెళ్లలేని వారు ముడుపులు చెల్లెస్తే అవి స్వామి వారికి చేరుతాయని పలువురుభక్తులఅభిప్రాయం.

జుక్కల్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 28 (డీకే చాటింపు):తెలంగాణ సాదనే లక్ష్యంగా అవిశ్రాంత కృషి చేసిన నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని ప్రజలు కొనియాడారు. ఆదివారం జుక్కల్ మార్కండేయ మందిరం లో పద్మశాలి సంఘం అద్వర్యం లో కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు బోడ సాయిలు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో సంఘం నాయకులు బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి అయన సేవలను కొనియాడారు. బోడ సాయిలు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం, బడుగు బలహీన వర్గాల సంఘటీతం, తెలంగాణ సాధన తొలి, మలితరం ఉద్యమం, చేనేత వర్గాలకు మద్దత్తుగా అయన ఉద్యమాలు నడిపారని గుర్తు చేశారు. మంత్రి పదవిని సైతం వదిలి తెలంగాణ కోసం పోరాడిన బాపూజీ సాధించిన తెలంగాణను చూడకుండానే కన్నుమూయడం బాధాకరమని అన్నారు. జుక్కల్ పద్మశాలి సంఘం అధ్యక్షులు దోమల అశోక్ మాట్లాడుతూ పద్మశాలిల్లో ఐక్యత కోసం కృషి చేసిన మహా నాయకులు కొండా లక్ష్మణ్ అని గుర్తు చేశారు. కార్యక్రమం లో పద్మశాలి నాయకులు మెరిగే , మెరిగే దత్తాత్రి, శంకర్,తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం

మంజూరుకు ఎస్ఎఫ్ఐ దీక్షలు

-శిథిలావస్థలో ఉన్నప్రభుత్వ జూనియర్ కళాశాలకు కొత్త భవనం నిర్మించాలి... -ఈ కళాశాలపై చిన్న చూపేలా...!? -వచ్చేనెల మూడు వరకు దీక్షలు... -ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్...



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో దీక్షలు చేపట్టారు. మొదటి రోజు దీక్ష ప్రారంభానికి సభాధ్యక్షులుగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్ వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి ముందు భగత్ సింగ్ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేశారు.దీక్ష ప్రారంభం చేసిన ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర్ కిరణ్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిల వ్యవస్థలో ఉన్న ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు ఏమాత్రం స్పందించకుండా వ్యవహరిస్తున్న తీరు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకుందామని వస్తే ఆ బిల్డింగు చూడగానే బూతు బంగ్లా లాగా కనిపించడంతో చాలామంది విద్యార్థులు జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోకుండానే ఇతర కళాశాలలకు వెళుతున్న పరిస్థితి ఉందని ఆయన అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ, ప్రాంగణంలో కూడా పిచ్చి మొక్కలతో బిల్డింగు పైన చెట్లు పడిపోయి ఉన్న దాన్ని ఇప్పటికీ తీయలేని పరిస్థితి ఉందని అన్నారు.ఆ బిల్డింగ్ ఎప్పుడు కూలిపోతుందో భయాందోళనలతో ఉన్న విద్యార్థులు చాలా భయంతో చదువును కొనసాగిస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. తక్షణమే జిల్లా కేంద్రంలో నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని,లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంత్రి,ఎమ్మెల్యే ఇళ్లను ముట్టడించడానికి వెనకాడబోమన్నారు. వచ్చేనెల మూడు వరకు ఈ దీక్షలు కొనసాగుతాయని జిల్లా అధ్యక్షులు తెలిపారు. మొదటి రోజు దీక్ష కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరహరి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, జిల్లా నాయకులు వెంకటేష్, మహేష్,వీరభద్రం,ఎన్ పి ఆర్ డి వికలాంగుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కే.కాశప్ప సంపూర్ణ మద్దతు ప్రకటించారు.డిగ్రీ,జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారులు మారిన'మారని' పేర్లు..!

-నారాయణపేట ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు... -కొత్త అధికారులు వచ్చిన ఈ బోర్డుపై చిన్న చూపేలా...!? -వివరాల నమోదులో అధికారుల నిర్లక్ష్యమేలా..!?





నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట ఎక్సైజ్ శాఖ సర్కిల్ కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న సిఐ, ఎస్ఐలు ఇటీవల ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లారు. ఈ అధికారులు బదిలీపై వెళ్లిన ఆ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం- 2005 బోర్డుపై వారి పేర్లు దర్శనమిస్తున్నాయి. అలాగే గతంలో ఇద్దరు ముగ్గురు ఎస్సైలు విధులు నిర్వహించగా ప్రభుత్వం వారి స్థానంలో ఇద్దరు ఎస్ఐలను మాత్రమే నియమించిన విషయం పాఠకులకు విధితమే. అయితే కొత్త అధికారులు వచ్చిన తర్వాత సమాచార హక్కుచట్టం-2005 బోర్డుపై కొత్త అధికారుల వివరాలను నమోదు చేయాలి. ఈ కొత్త అధికారులు నియమితులై నెల రోజులు గడుస్తున్నా నేటికీ ఈ కార్యాలయంలో గతంలో పనిచేసిన అధికారుల పేర్లు,వారి ఫోన్ నెంబర్లు ఆ బోర్డులో దర్శనమి స్తున్నాయి.సీఐ నెంబర్ డిపార్ట్మెంట్ ది కావడంతో ఆ నెంబర్ ద్వారా సర్కిల్ పరిధిలోని ప్రజలు ఏదైనా వివరాలను సంప్రదించి తెలుసుకోవచ్చు. కానీ పౌర సమాచార అధికారి ప్రస్తుతం ఎవరు ఉన్నారనే విషయం అంతుచిక్కడం లేదు.నూతనంగా వచ్చిన ఎక్సైజ్ సీఐ సైదులు ఈ బోర్డు వివరాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించకపోవడం విశేషం.ప్రస్తుతం నారాయణపేట ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం దగ్గర పౌర సమాచార హక్కు చట్టం - 2005 చట్టం వివరాలు ఇలా ఉన్నాయి.పౌర సమాచా ర అధికారిగా ఎం.గురువయ్య (ఎక్సైజ్ ఎస్సై),సహాయ సమాచార అధికారిగా పి. రఘు నాయక్(జూనియర్ అసిస్టెంట్),అప్పిలేట్ అధికారిగా బి.అనంతయ్య (ఎక్సైజ్ సిఐ)పేర్లు దర్శనమిస్తున్నాయి. ఇందులో ఎక్సైజ్ సీఐ, ఎస్ఐలు బదిలీ కాగా జూనియర్ అసిస్టెంట్ మాత్రం ప్రస్తుతం ఇదే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు.పాత వారి స్థానంలో కొత్త అధికారుల పేర్ల వివరాలను నమోదు చేయాలని ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ప్రజలు కోరుతున్నారు.

కేసీఆర్ ఫ్యామిలీ జోలికొస్తే నాలుక చీరేస్తాం

ఎంపీ అరవింద్ పై నిప్పులు చెరిగిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28(డీకే చాటింపు): నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అంటేనే హాఫ్ నాలెడ్జి గాడని -బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అహంకారం, అవినీతి, అబద్దానికి ఆంగి లాగు తొడిగితే అది అరవింద్ అసలు రూపమని ఎద్దేవా చేశారు.అయ్యపేరు చెప్పుకుని 2004 లో కాంగ్రెస్ బీ ఫామ్ లు అమ్ము కున్న అవినీతి బాగోతాలు అరవింద్ మూటగట్టు కున్నాడని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని పగలు పొట్టోడు అని తిడతాడు, రాత్రి పోయి పొర్లు దండలు పెడతడు అని ఆయన వ్యాఖ్యానించారు.అరవింద్ ఎంపీ గా గెలవడం నిజమాబాద్ జిల్లా దురదృష్ట మన్నారు.బనకచర్లను జనకచర్ల అనే అరజ్ఞాని అరవింద్ అని, నిజామాబాద్ కు నయాపైసా తేలేని చేతకాని దద్దమ్మ అని, అలాంటి చవట సన్నాసి అరవింద్ కు రాష్ట్రం తెచ్చిన కేసీఆర్ గురించి మాట్లాడే స్థాయి ఉందా? అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. రేవంత్ పేటీఎం బ్యాచ్ సభ్యుడు అరవింద్ అని, కాంగ్రెస్ తో పోరాడే శక్తి లేక కేసీఆర్ ను తిడుతుండు అని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమం లో అరవింద్ పాత్ర అణా పైసా కూడా లేదన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు పై ఇంకెంత కాలం విషం కక్కుతారని ప్రశ్నించారు.చిల్లర రాజకీయాలకు, రోత మాటలకు అరవింద్ అడ్డాగా మారిండని ఆయన విమర్శించారు.అరవింద్ ఇల్లు, అతడి కుటుంబమే అవినీతి, అబద్దాల పునాదు లపై పుట్టిందన్నారు.నీ అయ్య కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ అని,నువ్వే ఒక చార్లెస్ శోభరాజ్ వి, నీ పార్టీకి చెందిన ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఒక దావూద్ ఇబ్రహీం అని జీవన్ రెడ్డి మండిపడ్డారు.అరవింద్ ఒక డ్రగ్స్ స్మగ్లర్ అని, రాకేష్ రెడ్డి ఒక ఎర్ర చందనం, దొంగ బంగారం స్మగ్లర్ అని ఆయన ఎద్దేవా చేశారు. అరవింద్ కాదు రాబంధు అని, అతడి ఇంటి పేరు ధర్మపురి కాదు, ధర్మానికి ఉరి అని, అధర్మానికి పుట్టిన అడ్డగాడిద అని జీవన్ రెడ్డిధ్వజమె త్తారు. పసుపు బోర్డు ఎక్కడుందో అరవింద్ చెప్పాలి. అరవింద్ రైతు ద్రోహి.ధర్మపురికుటుంబమే పెద్ద యమపురి అని ఆయన అన్నారు.తెలంగాణ ఉద్యమంలో అరవింద్ కుటుంబం ఎక్కడుందని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మౌత్ స్పీకర్ గా అరవింద్ మారాడని ఆయన పేర్కొంటూ కేసీఆర్ ఫ్యామిలీని విమర్శించే స్థాయా నీది? అని మండి పడ్డారు.కేసీఆర్ ది ఉ ద్యమ కుటుంబం, అరవింద్ ది అవినీతి ఫ్యామిలీ అని, అన్నం పెట్టిన కేసీఆర్ గారి చేతికే సున్నం పెట్టిన నీతిమాలిన కుటుంబం అరవింద్ దని ఆయన ఎద్దేవా చేశారు.కేసీఆర్ భూములపై సీఎం రేవంత్ రెడ్డి ఏ అబద్దాలు చెప్పిండో అవే అబద్దాలు అరవింద్ కూడా చెప్పిండన్నారు.రేవంత్ రెడ్డి, బండి సంజయ్, అరగుండు అరవింద్ లు తెలంగాణ వాదులు కాదు అని, తెలంగాణ రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న అంటు వ్యాధులు అని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు.కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు కాలిగోటికి సరిపోని సన్నాసి అరవింద్ అని ఆయన అన్నారు."బేవకూఫ్, బేకార్, భట్టేబాజ్, అరగుండు, చెత్త సన్నాసి, సైకో, శాడిస్ట్, డ్రగ్స్ అడిక్ట్, అన్నీ ఈ అబద్దాల, అవినీతి అరవిందేనని అయన నిప్పులు చెరిగారు. కేసీఆర్ ఫ్యామిలీ జోలికొస్తే నా లుక చీరేస్తాం అని జీవన్ రెడ్డి హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లాలో పసు పు రైతులను నిలువునా ముంచిన ద్రోహి అరవింద్ అని,బీజేపీ , కాంగ్రెస్ ల ఓట్ల రాజకీయాలతో పసుపు రైతులు పరేషాన్ అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పసుపు రైతులకు కాంగ్రెస్ కుచ్చు టోపీ పెట్టి రచ్చకీడ్చిందని,బీజేపీ బేకార్ మాటలతో బజారుకీడ్చిందని ఆయన అన్నారు.పసుపు పండేది గల్లీలో, పసుపు బోర్డు డిల్లీలో అని ఆయన పేర్కొంటూ నయాపైసా నిధులు, ఆఫీసుకు గదులు లేని పసుపు బోర్డు నిజామాబాద్ లో ఎక్కడుందని నిలదీశారు. బట్టేబాజ్ మాటలు చెప్పి బాండ్ పేపర్ రాసిచ్చి రెండు సార్లు ఓట్లు వేయించుకున్న ఎంపీ అరవిందు పసుపు రైతుల బాధలు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. పసుపుకు మద్దతు ధరలు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఎందుకు రైతులకు అండగా నిలవడం లేదన్నారు. నోటి దురద మాటలతో కేసీఆర్ ఫ్యామిలీపై విషం కక్కుతున్న అరవింద్ భరతంగులాబీ సైన్యం సిద్ధంగా ఉందని జీవన్ రెడ్డి హెచ్చరించారు. మాజీ జడ్పి ఛైర్మన్ విఠల్ రావు, సత్యప్రకాష్,లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు నదీమ్,పృథ్వి, అజీమ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాధర్, రంజిత్,అభిలాష్,మల్లారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు

-మూడు రోజులపాటు జరగనున్న క్రీడాలు...- డీఈవో,మున్సిపల్ చైర్ పర్సన్ తదితరులు హాజరు...



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లా ఎస్జీఎఫ్ అండర్-14 అండర్-17 బాల బాలికల జిల్లా స్థాయి క్రీడా పోటీలు సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ప్రారంభమై య్యాయి.ఈనెల 28,29,30 తేదీల్లో వాలీబాల్, కోకో,కబడ్డీ పోటీలకు క్రీడలు జరుగుతాయి.ఈ క్రీడల్లో భాగంగా మొదటి రోజు అండర్14 అండర్17 బాల బాలికల వాలీబాల్ క్రీడాలు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు,మున్సిపల్ చైర్మన్ శ్వేత సత్య యాదవ్, ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్ రెడ్డి,డివైఎస్ఓ ఇన్చార్జి వెంకటేష్ శెట్టి, కౌన్సిలర్లు రవికుమార్ యాదవ్,రాజేష్ ఘాట్, విద్యాశాఖ కార్యాలయ సూపరింటెండెంట్ నరసింహారెడ్డి తదితరులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.పిడీలు నర్సిం హులు,రత్నయ్య, వెంకటప్ప,బాలరాజ్, సాయినాథ్,అనంత సేన, మౌలా లి,రామకృష్ణారెడ్డి, రాజేశ్వరి,స్వప్న,పరంజ్యోతి, పర్వీన్ బేగం,రాజశేఖర్, శ్రీధర్,వేణుగోపాల్,భీరప్ప, బసంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమలో ఫ్యాన్ కు ఉక్కపోత



కర్నూలు, : వైసీపీ అధికారంలో లేదు. అందరూ కలసి కట్టుగా పార్టీని బలోపేతం చేయాల్సిన సమయం. అయితే రాయలసీమ నేతలు మాత్రం ఒకరినొకరు తిట్టుకుంటూ పార్టీ పరువును నడి బజారున పడేస్తున్నారు. పార్టీ హైకమాండ్ కూడా పెద్దగా పట్టించు కోకపోవడంతో మరింత సీమ వైసీపీ నేతలు రెచ్చిపోతున్నారు. రాయలసీమ వైసీపీలో నేతల మధ్య అంతర్గత విభేదాలు రచ్చకెక్కుతున్నాయి. ముఖ్యంగా కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో గ్రూపు రాజకీయాలు, టికెట్ల పంచాయితీలు పార్టీని ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి. పార్టీ అధినేత వైఎస్ జగన్ మాత్రం సీమ నేతల చిందులను చూసీ చూడనట్లు వ్యవహరి స్తున్నారు.ఎమ్మిగనూరులో చెన్నకేశవరెడ్డి, బుట్టా రేణుక వర్గాల మధ్య విభేదాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. ఇరు వర్గాలు వేర్వేరుగా పార్టీ కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నాయి. ఎమ్మిగనూరులో సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి కుటుంబానికి, మాజీ ఎంపీ బుట్టా రేణుక వర్గానికి మధ్య తీవ్ర ఘర్షణ నడుస్తోంది. కేడర్ రెండు వర్గాలుగా చీలిపోయింది. సింగనమలలో వర్గపోరు, కదిరిలో నేతల ఘర్షణలు తరచుగా రోడ్డెక్కుతున్నాయి. సింగనమల నియోజకవర్గంలో వైసీపీ నేతల అంతర్గత పోరుబహిరంగంగా బయటపడుతోంది. కదిరి నియోజకవర్గంలో వైసీపీ నేతలు చెప్పులతో కొట్టుకునే స్థాయికి విభేదాలు తీవ్రమయ్యాయి.ఇక అనంతపురం జిల్లాలోని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదర్తి ప్రకాశ్ రెడ్డి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిల మధ్య విభేదాలు తారా స్థాయికి చేరుకున్నా యి. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన వాళ్లను వెంటేసుకుని తిరుగుతున్నా రంటూ తోపుదర్తి ప్రకాశ్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఒకసారి పార్టీ మారిన వారిని పార్టీలోకి తీసుకుంటే చెప్పుతో కొడతానంటూ కేతిరెడ్డి మండిపడ్డారు. ఇలా నేతల మధ్య ర్గ విభేదాలు రాబోయే కాలంలో పార్టీ బలాన్ని తగ్గిస్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నేతల మధ్య సమన్వయం లేకపోవడం, ఆధిపత్య పోరు స్థానిక సంస్థల ఎన్నికలు, ఇతర రాజకీయ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముందన్న ఆందోళన వ్యక్తమవుతుంది.

జనారణ్యంలోకి జంతువులు



కర్నూలు, : రాయలసీమ వ్యాప్తంగా జనావాసాల్లోకి చిరుతల చొరబాట్లు పెరగడం కనిపిస్తోంది. పులులకు తీవ్రమైన నీటి కొరత, ఆవాసాలు తగ్గిపోవడం, పెరుగుతున్న పర్యావరణ ఒత్తిడే ఈ ధోరణికి కారణమని అటవీ అధికారులు పేర్కొంటున్నారు. తక్షణమే సరిదిద్దే చర్యలు తీసుకోకపోతే.. ఈ ప్రాంతంలో మానవ-వన్యప్రాణుల సంఘర్షణ తీవ్రంగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. వైఎస్ఆర్ కడప జిల్లా దువ్వూరు మండలం చిన్న బకరపురం గ్రామంలో ఇటీవల జరిగిన ఓ ఘటన జరిగింది. గ్రామంలోకి ప్రవేశించిన చిరుత పిల్లను వీధి కుక్కలు చంపడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అటవీ అధికారుల సమాచారం ప్రకారం, రాయలసీమలో గత మూడేళ్లలో మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశించిన 30కి పైగా చిరుతలు మరణించాయి. ఆందోళనకరంగా, గత సంవత్సరంలోనే 16 మరణాలు నమోదయ్యాయి.చిరుతపులులు మేకలు, గొర్రెలు, దూడలు, ఆవులు వంటి జంతువులను ఇష్టపడతాయి. ఆహారం కోసం అవి మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశిస్తాయి. కొన్నిసార్లు, అటవీ ప్రాంతాల్లో సమీపంలో నీటి వనరులు లేకపోవడం కూడా ఒక కారణంగా ఉంది. చిరుతపులులు దట్టమైన అడవుల్లో లోపల ఉండటానికి బదులుగా, కొద్దిగా బహిరంగ లేదా మైదాన ప్రాంతాల్లోకి వెళ్లడానికి ఇష్టపడతాయని అటవీ అధికారులు అంటున్నారు.చిరుతపులులు మనుషులపై దాడి చేయడానికి బయటకు రావడం లేదు.

వాటి సంచారం ప్రధానంగా ఆహారం, నీటి అన్వేషణ కోసమే ఉంటుంది. అడవుల అంచున ఉన్న గ్రామాల్లోకి చిరుతలు ఎక్కువగా వస్తుంటాయి.వేటగాళ్లు ఏర్పాటు చేసిన ఉచ్చులు, అడవి పందులను నివారించడానికి రైతులు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలు పులులకు ఇబ్బందికరంగా మారాయి. విద్యుత్ కంచెల కారణంగా ప్రమాదవశాత్తు మరణాలు పెరుగుతున్నాయి.

అంతరిక్షం నుంచి సూర్యగ్రహణం ఎలా కనిపిస్తుందంటే..

నాసా విడుదల చేసిన అద్భుత చిత్రాలు!

అంతరిక్షం నుంచి సూర్యగ్రహణం ఎలా ఉంటుందో కళ్లకు కట్టే అద్భుతమైన చిత్రాలను అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా విడుదల చేసింది. చంద్రుడిపైకి మనుషులను పంపించే లక్ష్యంతో ఇటీవల నిర్వహించిన 'ఆర్టెమిస్-2' మిషన్ ఈ అపురూప దృశ్యాలను బంధించింది. భూమిపై చంద్రుడి నీడ (ఛాయ) ఒక పెద్ద నల్లటి మచ్చలా కదులుతున్నట్లు చూపిస్తున్న ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రాలను చూస్తుంటే హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ సినిమాలోని గ్రాఫిక్స్‌ను చూస్తున్నట్లుందని నెటిజన్లు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మేఘాల మధ్య నుంచి కనిపిస్తున్న రంగులు మరో గ్రహాన్ని చూస్తున్న అనుభూతిని కలిగిస్తున్నాయని శాస్త్రవేత్తలు సైతం ఆశ్చర్యపోతున్నారు. మానవులను చంద్రుడిపైకి తీసుకెళ్లే బృహత్తర ప్రయోగంలో ఆర్టెమిస్-2 మిషన్ అత్యంత కీలకమైనది. ఇందులో భాగంగా వ్యోమగాములు చంద్రుడి చుట్టూ ప్రయాణించి భూమికి తిరిగి వస్తారు.

వైసీపీతో బీసీవై కలిసి పోటీ..!

విజయవాడ,: రాజకీయాల్లో ఎవరు ఎప్పుడు ఏ స్థితిలో ఉంటారో చెప్పలేము. ఎందుకంటే ఒకసారి ఓటమి ఎదురవుతుంది. మరోసారి గెలుపు తలుపు తడుతుంది. అయితే రాజకీయ అవసరాలు కూడా అంతే. ఎవరితో ఏ అవసరం వస్తుందో చెప్పలేం కూడా. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అదే పరిస్థితి. ప్రత్యర్థి పార్టీలను ఓ రేంజ్ లో వేసుకోవడం వైసీపీకి తెలిసినంతగా మరొకరికి తెలియదు. అయితే ఈ విషయంలో జనసేన కూడా బాధితురాలు. ఎందుకంటే జనసేన ను టార్గెట్ చేసుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రచారం అంటూ లేదు. మొన్న జనసేన సంపూర్ణ విజయం, వైయస్సార్ కాంగ్రెస్ దారుణ ఓటమితో ఈ ప్రచారం కొట్టుకెళ్లిపోయింది. కానీ ఇప్పుడు అదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భారత చైతన్య యువజన పార్టీ.. అలియాస్ బిసిపై పార్టీపై ఆధారపడుతోందన్న టాక్ ప్రారంభం అయింది. ఆ పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా మాట్లాడుతుండడం కొత్త రాజకీయ పరిణామం.చిత్తూరు జిల్లాకు చెందిన బోడె రామచంద్ర యాదవ్ భారత యువజన చైతన్య పార్టీని ఏర్పాటు చేశారు. బడుగులకు రాజ్యాధికారం అన్న నినాదంతో ఈ పార్టీని స్థాపించారు. పారిశ్రామికవేత్త అయిన బోడే రామచంద్ర యాదవ్ కు కేంద్రంలో మంచి పట్టు ఉంది. 2019 ఎన్నికల కు ముందు పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి జనసేన తరపున పుంగనూరు నుంచి పోటీ చేశారు. కానీ ఓటమి ఎదురయింది. కనీసం డిపాజిట్లు రాలేదు. అయితే తరువాత భారత చైతన్య యువజన పార్టీని ఏర్పాటు చేశారు. కానీ అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బీసీవై పార్టీని టార్గెట్ చేశారు. పలుమార్లు బోడే రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి కూడా జరిగింది. కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని టార్గెట్ చేస్తూ చంద్రబాబు బీసీవై పార్టీ వెనుక ఉన్నార నేది అప్పట్లో ఒక విమర్శ.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అయితే బోడె రామచం ద్ర యాదవ్ పై ఓ రేంజ్‌లో విరుచుకుపడేవారు. ఆయన పేరును ప్రస్తావిం చేందుకు కూడా ఇష్టపడేవారు కాదు. పూజకు పనికిరాని పువ్వు అని సంబోధించేవారు.

దేశంలో డిజిటల్ పేమెంట్స్ హవా.. 99.7 శాతం ఆన్‌లైన్ చెల్లింపులే



డిజిటల్ ఇండియా

గత ఏడాది లావాదేవీల వివరాలను వెల్లడించిన ఆర్బీఐ

ఈ ఏడాది ప్రథమార్ధంలోనూ కొనసాగిన

ముంబై,: గత ఏడాది దేశంలో జరిగిన పేమెంట్ లావాదేవీల వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. 2024లో జరిగిన చెల్లింపుల్లో 99.7 శాతం లావాదేవీలు నెఫ్ట్, ఐఎంపీఎస్, ఆర్టీజీఎస్, నాచ్, డెబిట్-క్రెడిట్ కార్డులు, యూపీఐ, ఇతర ప్రీ-పెయిడ్ పేమెంట్ సాధనాల వంటి డిజిటల్ పేమెంట్ వేదికల ద్వారానే జరిగినట్టు తెలియజేసింది. మొత్తం లావాదేవీల విలువలో వీటన్నిటి వాటా 97.5 శాతంగా ఉన్నట్టు సెంట్రల్ బ్యాంక్ వివరించింది. చెక్కుల రూపంలో జరిగిన చెల్లింపుల విలువ 2.3 శాతంగా ఉన్నట్టు పేర్కొన్నది. దీంతో నగదు లావాదేవీల విలువ కేవలం 0.2 శాతానికే పరిమితమైనట్టు తేలింది.

ఈ ఏడాదిలోనూ..: అర్ధ వార్షిక పేమెంట్ సిస్టమ్ రిపోర్ట్-జూన్ 2025 పేరిట ఆర్బీఐ విడుదల చేసిన తాజా నివేదికలో ఈ ఏడాది ప్రథమార్ధం (జనవరి-జూన్)లోనూ డిజిటల్ పేమెంట్స్‌దే హవా కొనసాగినట్టు రుజువైంది. ఇక వీటిలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వాటానే 85 శాతం (10,637 కోట్లు)గా ఉండటం గమనార్హం. అయితే మొత్తం లావాదేవీల విలువలో వీటి వాటా 9శాతమే (రూ. 143.3 లక్షల కోట్లు). గత ఏడాది ఇవి వరుసగా 17,221 కోట్లు, రూ.246.8 లక్షల కోట్లుగా ఉన్నాయి. 2019లో రూ.18.4 లక్షల కోట్ల విలువైన 1,079 కోట్ల లావాదేవీలు జరిగాయి. కాగా, రియల్ టైమ్ గ్రాస్ సెటిల్మెంట్ (ఆర్టీజీఎస్) సిస్టమ్ ద్వారా జరిగిన చెల్లింపుల విలువ అత్యధికంగా 69 (రూ.1,079.2 లక్షల కోట్లు) శాతంగా ఉన్నది. అయినప్పటికీ లావాదేవీల సంఖ్య 0.1 శాతం (16.1 కోట్లు)మాత్రమే. దీంతో భారీ లావాదేవీలకు ఆర్టీజీఎస్ నే అంతా ఎంచుకుంటున్నట్టు స్పష్టమవుతున్నది. చిన్న పేమెంట్స్ అన్నీ యూపీఐ ద్వారానే ఎక్కువగా జరుగుతుండటంతో సంఖ్యాప రంగా లావాదేవీల్లో ఇవే ఎక్కువగా కనిపిస్తున్నాయని ఆర్బీఐ వర్గాలు చెప్తున్నాయి. ఇదిలావుంటే నిరుడు లావాదేవీల్లో ఆర్టీజీఎస్‌వి 29.5 కోట్లుగా ఉన్నాయి. వీటివిలువ రూ.1,938.2 లక్షల కోట్లు. 2019లో ఇవి వరుసగా 14.8 కోట్లు, రూ.1,388.7 లక్షల కోట్లుగా ఉన్నాయి. నెఫ్ట్‌కు పెరిగిన ఆదరణ: 2019 నుంచి 2024 వరకు గమనిస్తే.. నెఫ్ట్ లావాదేవీలు సంఖ్యాపరంగా మూడింతలకుపైగా ఎగబాకాయి. 262.2 కోట్ల నుంచి 926.8 కోట్లకు చేరాయి. విలువ కూడా రూ.232.9 లక్షల కోట్ల నుంచి రూ.432.8 లక్షల కోట్లకు పెరిగింది. ఈ ఏడాది జనవరి-జూన్‌లో రూ.237 లక్షల కోట్ల విలువైన 490.5 కోట్ల లావాదేవీలు జరిగాయి. క్రెడిట్ కార్డు లావాదేవీలు నిరుడు 447.2 కోట్లుగా ఉన్నాయి. విలువ రూ.20.4 లక్షల కోట్లు. 2019లో ఇవి వరుసగా 208.7 కోట్లు, రూ.7.1 లక్షల కోట్లే. ఈ ఏడాది ప్రథమార్ధంలో రూ.11.1 లక్షల కోట్ల విలువైన 266.3 కోట్ల లావాదేవీలు జరిగాయి. గత ఏడాది చెక్కుల ద్వారా జరిగిన లావాదేవీల విలువ రూ.2,830 లక్షల కోట్లు. 20,849 కోట్ల లావాదేవీలు జరిగాయి. 2019లో రూ.1,775 లక్షల కోట్లుగా, 3,248 కోట్ల లావాదేవీలుగా ఉన్నాయి. 2025 జనవరి-జూన్‌లో చెక్కుల రూపంలో జరిగిన 12,549 కోట్ల లావాదేవీల విలువ రూ.1,572 లక్షల కోట్లు. 2019 పేమెంట్స్‌లో 96.7 శాతం లావాదేవీలు డిజిటల్ పేమెంట్సే. చెల్లింపుల విలువలో 95.5 శాతంగా ఉన్నాయి. 2024లో ఇవి వరుసగా 99.7 శాతంగా, 97.5 శాతంగా ఉన్నాయి. 2025 జనవరి-జూన్‌లో నమోదైన లావాదేవీల్లో 99.8% డిజిటల్ పేమెంట్సే. విలువలో వీటి వాటా 97.7 శాతం. 2019 నుంచి తగ్గుముఖం పడుతున్న డెబిట్ కార్డుల ద్వారా జరిగే లావాదే వీలు. బ్యాంకులు, ఏటీఎంలలో నగదు ఉపసంహరణలకు మాత్రమే వినియోగం. పెరుగుతున్న క్రెడిట్ కార్డు లావాదేవీలు. ఆన్‌లైన్‌లో విశేషంగా వాడుతున్న వినియోగదారులు. క్రెడిట్ కార్డు లావాదేవీల్లో కొనసాగుతున్న ప్రైవేట్ రంగ బ్యాంకుల హవా. కో-బ్రాండెడ్ ఆఫర్లతో కస్టమర్లను ఆకట్టుకుంటున్న సంస్థలు. ఈ ఏడాది జూన్ నాటికి 10 లక్షల కార్డులను జారీ చేసిన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు. అందరికీ యూటీఐ తప్పనిసరి: వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఫారిన్ కరెన్సీ డెరివేటివ్‌లు, రూపీ వడ్డీరేటు కోసం ఓవర్-ది-కౌంటర్ (ఓటీసీ) మార్కెట్లలో అన్ని లావాదేవీలకు యూనిక్ ట్రాన్సాక్షన్ ఐడెంటిఫైయర్ (యూటీఐ)ను తప్పనిసరి చేయాలని ఆర్బీఐ ప్రతిపాదించింది. ఈ మేరకు గురువారం 'యూటీఐ ఫర్ ఓటీసీ డెరివేటివ్ ట్రాన్సాక్షన్స్ ఇన్ ఇండియా'పై ఓ డ్రాఫ్ట్ సర్క్యులర్‌ను విడుదల చేసింది. ఓటీసీ డెరివేటివ్‌లు ఫైనాన్షియల్ డెరివేటివ్ కాంట్రాక్టులు. రెగ్యులేటెడ్ ఎక్స్చేంజీల్లో కాకుండా రెండు పార్టీల మధ్య నేరుగా ట్రేడ్ అవుతాయి. మరోవైపు నూతన సాంకేతిక పరిష్కారాల కోసం ఆర్బీఐ ఓ గ్లోబల్ హ్యాకథాన్‌ను ప్రారంభించింది.

పైకప్పుపైనా క్యాలీఫ్లవర్



ఇంటి పెరటిలో గానీ, టెర్రస్ పైనగానీ, అపార్ట్‌మెంట్ బాల్కనీల్లో గానీ పెంచుకోవడానికి క్యాలీఫ్లవర్ అనువుగా ఉంటుంది. అనేక పోషకాలతో నిండిన ఈ కాయగూరను ఏడాదంతా తినొచ్చు. విటమిన్ సి, కెతోపాటు పొటాషియం, మాంగనీస్, ప్రొటీన్‌లు అధికంగా లభించే క్యాలీఫ్లవర్.. శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. హృదయ సంబంధిత వ్యాధులు, వివిధ రకాల క్యాన్సర్ల ప్రభావాన్నీ తగ్గిస్తుంది. ఇలాంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు అందించే క్యాలీఫ్లవర్‌ను ఇంటివద్దే సులభంగా పెంచేయొచ్చు. సెప్టెంబర్ -అక్టోబర్ మధ్యలో విత్తనాలు వేసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. కాబట్టి, మార్కెట్లో అందుబాటులో ఉన్న క్యాలీఫ్లవర్ విత్తనాలు, మొక్కలు తెచ్చి నాటుకుంటే సరిపోతుంది. మొక్కను నాటిన 55 నుంచి 60 రోజుల్లోనే క్యాలీఫ్లవర్ తయారవుతుంది. అయితే, క్యాలీఫ్లవర్ పెరిగేందుకు సేంద్రియ పదార్థం ఎక్కువగా ఉండే మట్టి అవసరం. 6.0 నుంచి7.0 మధ్య పీహెచ్ పరిధిలో ఈ మొక్క బాగా పెరుగుతుంది. క్యాలీఫ్లవర్ పువ్వు తెల్లగా, మచ్చలు లేకుండా ఉండాలంటే.. పెరుగుతున్న పువ్వులోకి సూర్యరశ్మి చేరకుండా జాగ్రత్త పడాలి. ఇందుకోసం పువ్వు చుట్టూ ఉండే ఆకులలో చివరి వరుస ఆకులను రబ్బరు బ్యాండ్‌తో కట్టాలి. పువ్వు సరైన పరిమాణంలో పెరిగిన తర్వాత కోసుకోవాలి.



విశాఖలో కంటైనర్ మెగా పోర్టు

– రాష్ట్రానికి నీతిఆయోగ్ సూచన

అమరావతి : విశాఖపట్నంలో కంటైనర్ మెగా పోర్టును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ సూచించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ తో నీతిఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ మేరకు సూచించిచారు. తూర్పుతీరంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందున్నట్లు ఆయన చెప్పారు. కేంద్రం అమలు చేస్తున్న పూర్వోదయ పథకం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించిన ఆయన అందులో భాగంగానే విశాఖ గ్రోత్ హబ్ పైనా చర్చించారు. ఈ పథకం ద్వారా తీర ప్రాంతంలో అనేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆస్కారం ఉందన్నారు. రాష్ట్రంలో అనేక ఓడరేవులు ఉన్నప్పటికీ వాటికి అదనంగా కంటైనర్ మెగా పోర్టును ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచించారు. త్వరలో జరగనున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల సమావేశంలో సమగ్రాభివృద్ధిపై చర్చ ఉంటుందని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఇందుకోసం వినూత్న పథకాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా నివేదికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇదే సమయంలో విశాఖ, అమరావతి, తిరుపతి గ్రోత్ కారిడార్ల ఏర్పాటు, దానివల్ల కలిగే ప్రయోజనాల పైనా సమీక్షించారు. సిఎస్ విజయానంద్ మాట్లాడు తూ విశాఖ గ్రోత్ హబ్ పనుల వేగవంతానికి ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. కేంద్రం నుంచి అవసరమైన నిధులు వచ్చేలా నీతి ఆయోగ్ సిఫార్సు చేయాలని సుబ్రహ్మణ్యంను కోరారు. తూర్పు తీరంలో ఉన్న ఆంధ్రా, ఒడిషా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో అభివృద్ధికోసం పూర్వోదయ పథకాన్ని ఏర్పాటు చేశారు. సాంస్కృతిక వారసత్వం, సహజ వనరుల ను ఉపయోగించుకోవడంద్వారా మౌళిక వసతుల ను సృష్టించుకోవడం, ఉపాధి అవకాశాలను పెంచు కోవడం, స్థిరమైన ఆర్థికాభివృద్ధిని సాధించడం ఈ పథకం లక్ష్యాలు, మౌళికాభివృద్ధిలో భాగంగా రహదారులు, వంతెనల నిర్మాణం, విమానాశ్రయాలు, ఓడరేవులు,విద్యుత్ ప్లాంట్లు వంటివి ఏర్పాటుచేస్తారు.. ఈభేటీలో నీతి ఆయోగ్ అదనపు సిఇఓ పార్థసారధిరెడ్డి, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్, విద్యాశాఖ కార్యదర్శి శశిధర్, ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్‌చంద్, ప్రణాళికశాఖ సంయుక్త కార్యదర్శి అనంత్ శంకర్, నైపదుణ్యాభివృద్ధి సంస్థ ఎండి గణేష్‌కుమార్ పాల్గొన్నారు.

సిగ్గుల మొగ్గ కామోద్దంటే!?



ఇంటికి కొత్తగా వచ్చిన బంధువులతో కొందరు పిల్లలు సరిగ్గా కలవలేరు. సిగ్గు పడుతూ.. బిడియంతో ముడుచుకు పోతారు. ఇంటి కొచ్చిన అతిథుల విషయంలోనే కాదు.. క్లాస్‌లో తోటి విద్యార్థులతోనూ సరిగ్గా కలవలేరు.దాంతో, వారి ఫ్రెండ్స్ లిస్ట్‌లో కొద్దిమందే ఉంటారు. అయితే, ఇలాంటి సమస్యను బాల్యంలోనే గుర్తించి.. వారిలో మార్పు తీసుకురావాలని నిపుణులు సూచిస్తున్నారు. లేకుంటే, పెద్దయ్యాక అంతర్ముఖులుగా తయారయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నా రు. అంతేకాదు..ఈ అలవాటుదీర్ఘకాలంలోవారిలో నమ్మకం, సామాజి క సంబంధాలపై ప్రభావం చూపుతుందనీ చెబుతున్నారు. పిల్లల్లో సిగ్గూ, బిడియం తగ్గాలంటే.. కొన్ని సలహాలు, సూచనలు పాటించా లని సూచిస్తున్నారు. పిల్లలు ఎక్కువగా సిగ్గు పడుతున్నారం టే.. ఇందుకు జన్యుపరమైన కారణాలు, గత అనుభవాలు, వ్యక్తిత్వ లక్షణా లు కారణం కావచ్చు. కాబట్టి, ముందుగా మీ పిల్లల సమస్య ఏమిటో గుర్తించండి. వేర్వేరు పరిస్థితుల్లో వారి ప్రవర్తనను గమనించండి. జన్యుపరమైన కారణాలైతే.. వైద్య నిపుణులను సంప్రదించాలి. ఇక గత అనుభవాలు, వ్యక్తిత్వ లక్షణాలతో సిగ్గుపడుతుంటే.. వారికి తగిన సూచనలు ఇవ్వండి. ఎట్టిపరిస్థితుల్లోనూ పిల్లవాడిపై 'సిగ్గరి' అనే ముద్రను వేయకండి. ఇది వారి మానసిక అభివృద్ధిని అడ్డుకుంటుంది. వారిలో నమ్మకాన్ని తగ్గిస్తుంది. పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచండి. తమపై తమకు నమ్మకం ఉన్న పిల్లలు.. సిగ్గుపడే అవకాశం తక్కువగా ఉంటుంది. మీ పిల్లల్లో దాగిఉన్న ప్రతిభను గుర్తించి.. దాన్ని ప్రోత్స హించండి. ఆటలు, చిత్రకళ, గానం.. ఇలా వారికి ఆసక్తి, సామర్థ్యం ఉన్న రంగంలో పిల్లలకు మద్దతుగా నిలవండి. తాను ప్రతిభావంతుడు, సమర్థుడినని తెలుసుకున్న పిల్లలు.. సామాజికంగా మరింత ధైర్యంగా వ్యవహరిస్తారు. పిల్లల చుట్టూ ఉండే వాతావరణం ఎప్పుడూ వారికి సురక్షితంగా అనిపించాలి. అప్పుడే, వారు ఇతరులతో కనెక్ట్ కావడానికి ఆసక్తి చూపుతారు. వాతావరణం తమకు నచ్చినట్లుగా ఉంటే.. పిల్లల్లో ఆందోళన తగ్గుతుంది. వారిలో నమ్మకాన్నీ పెంచుతుంది.

దాంతో, బిడియం తగ్గుతుంది. పిల్లలు ఇతరులతో కలిసేలా, వారితో మాట్లాడేలా ప్రోత్సహించాలి. ఇతరులతో స్నేహంగా మెలిగినప్పుడు.. పిల్లల్లో సిగ్గు, బిడియం తగ్గుతుంది. వారిలో సామాజిక నైపుణ్యాలు, నమ్మకాన్ని పెంచడానికి సహాయపడుతుంది. ఇక పిల్లలకు తప్పకుండా నేర్పించాల్సిన మరో సామాజిక నైపుణ్యం.. ఇతరులను పలకరించడం. ఇందుకు వారి మిత్రులే అవ్వాల్సిన అవసరం లేదు.

మీ స్నేహితులు, బంధువులు ఎదురుపడినా.. విష్ చేసేలా పిల్లల్ని ప్రోత్సహించాలి. పిల్లలు స్వతంత్రంగా విజయాలు సాధించడం మంచిదే! అదే సమయంలో.. సామాజికంగానూ, బృందంగానూ విజయం సాధించేలా వారికి అవకాశాలను కల్పించండి. నలుగురితో కలిసి ఆడుకోవడాన్ని ప్రోత్సహించండి.

ప్రాణాలు తీస్తున్న నిర్లక్ష్యం

హైదరాబాద్, : హైదరాబాద్ శివారులోని పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి దూలపల్లి పారిశ్రామిక వాడలో గురువారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. క్రౌన్ పాలిమర్ పరిశ్రమలో షాట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అగ్ని మాపక సిబ్బంది ఘటన స్థలం చేరుకొని మంటలను10 గంటలు శ్రమించి 5 ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు. సరియైన ఫైర్ సేఫ్టీ లేకపోవడమే? ఇంతటి పెద్ద అగ్ని ప్రమాదానికి కారణమని తెలుస్తోంది.దట్టమైన పొగలు వ్యాపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. 5 ఫైర్ ఇంజిన్లు, ఒక రోబో మిషన్, 2 అంతస్తులకు ఫైర్ అంటుకోవడంతో మంటలు ఆర్పేందుకు ఫైర్ సిబ్బందితో పాటు డిఆర్ఎఫ్ సిబ్బంది, పేట్ బషీరా బాద్ పోలీస్ స్టేషన్ సహకారంతో మంటలు ఆదుపులోకి తీసుకురావ డానికి కృషి చేస్తున్నారు. క్రౌన్ పాలిమర్ పరిశ్రమకు సరైన ఫైర్ సేఫ్టీ లేకపోవడమే ఈ అగ్ని ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ప్రమాదం జరిగిన బిల్డింగ్ స్టీల్ ప్లేస్ త్రీ ఫ్లోర్స్ ఉండడం పైప్ లైన్‌తో ఉండాల్సిన ఫైర్ సేఫ్టీ నామమాత్రపు అనుమతులతో ఈ పరిశ్రమ నడుస్తున్నట్టు సమాచారం. జీడిమెట్ల పారిశ్రామిక వాడ మరియు దూలపల్లి పారిశ్రామికవాడలో అనేక కంపెనీలలో కంపెనీకి తగ్గట్టుగా సరియైన ఫైర్ సేఫ్టీ లేకపోవడం ఇలాంటి భారీ అగ్ని ప్రమాదాలకు దారితీస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేస్తారని ఫైర్ అధికారులపై ఫైర్ అవుతున్నారు. తర్వాత వెళ్లిపోతారని పట్టించుకోరని అంటున్నారు. కొన్ని కంపెనీలకు ఫైర్ ఎన్ఓసీలు లేకుండా కూడా నడిపిస్తున్నారు. అగ్నిప్రమాదాలకు సంబంధించిన ఘటనలు అనేకంగా జరిగిన అటు అధికారులు కావచ్చు ఇటుకంపెనీ యాజమాన్యాలుకావచ్చు తీసుకోవ లసిన జాగ్రత్తలు తీసుకోకపోవడమే ఈ అగ్ని ప్రమాదాలకు కారణమని స్థానికులు తెలిపారు. ఒక కంపెనీ ప్రారంభిస్తున్నారు అని అంటే కంపెనీకి సంబంధించిన ఎన్వోసీలు ప్రతి డిపార్ట్‌మెంట్ నుంచి ఫ్యాక్టరీస్ ఆఫ్ ఇన్స్పెక్టర్ వచ్చి పరిశీలించాలి. ఫ్యాక్టరీస్ ఆఫ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు సరిగ్గా చేయకపోవడమే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం అ?తున్నాయని స్థానికులు తెలిపారు.

అందానికి ఆలుగడ్డ!



శీతాకాలం మొదలైంది. చల్లని వాతావరణంలో చర్మం కళావిహీనమవుతుంది. చలి గాలులతో చర్మం నిర్జీవంగా మారి.. ముఖం పాలిపోయినట్లు కనిపిస్తుంది. దీని నుంచి తప్పించుకోవడానికి రకరకాల క్రీములు, లోషన్లు వాడాల్సిన అవసరం లేదు. కేవలం వంటింట్లో దొరికే ఆలుగడ్డలతో.. చలిబారి నుంచి అందాన్ని కాపాడుకోవచ్చు.చర్మాన్ని కాంతివంతం చేసే గుణాలు ఆలుగడ్డలో పుష్కలం. ముఖంపై మొటిమలు, మచ్చలను తొలగించడంలో ఇది సమర్థంగా పనిచేస్తుంది. బంగాళాదుంప నుండి రసాన్ని తీసి.. ముఖానికి బాగా పట్టించాలి. 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా రోజూ రెగ్యులర్‌గా చేస్తుంటే.. ముఖంపై మొటిమలు, మచ్చలు పోతాయి.ఆలుగడ్డల్లో ఉండే ఎంజైమ్‌లు, విటమిన్లు సూర్యరశ్మి వల్ల దెబ్బతిన్న చర్మాన్ని బాగుచేయడంలో ముందుంటాయి. ఇవి చర్మం లోపలి నుండి పోషణను అందిస్తాయి. వాపు, నొప్పి వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తాయి. ఆలుగడ్డను సన్నగా, గుండ్రంగా కట్‌చేసి.. సమస్య ఉన్న ప్రాంతంలో అప్లయి చేయాలి. అరగంట తర్వాత చల్లటి నీటితో కడిగేస్తే సరి. ఆలుగడ్డలను మిక్సీలో వేసి మెత్తని పేస్టుగా చేసుకోవాలి. ఆ పేస్టుని ముఖానికి రాసుకుని అరగంట తర్వాత కడిగేస్తే.. చర్మం మృదువుగా మారుతుంది. చర్మంపై జిడ్డును తొలగిస్తుంది. ఆలుగడ్డల రసానికి నిమ్మరసం, తేనె కలిపినా మంచి ఫలితం కనిపిస్తుంది. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి, పావుగంట తర్వాత కడిగేస్తే.. ముఖ ఛాయ మెరుగుపడుతుంది.నిద్రలేమి, ఇతర సమస్యలతో కళ్ల చుట్టూ నల్లటి వలయాలు ఏర్పడతాయి. ఆలుగడ్డ రసంలో మెత్తని దూదిని ముంచి.. దానిని కళ్లపైన పెట్టి, పావుగంట అలాగే ఉంచాలి. లేకుంటే, ఆలుగడ్డను సన్నని ముక్కలు (చిప్స్ మాదిరి)గా కోసి.. వాటిని కళ్లపైన ఉంచాలి. ఈ చిట్కాను రెగ్యులర్‌గా ఫాలో అయితే, మంచి ఫలితం కనిపిస్తుంది. ఆలుగడ్డ నీటితో ముఖాన్ని కడుక్కుంటే.. ముడతలు తగ్గుముఖం పడతాయి.

సబీనా సిస్టర్.. కంగ్రాట్యులేషన్స్!

ప్రతిభకి వయసు అడ్డంకి కాదని ఎంతోమంది నిరూపించారు. అయితే కేరళకి చెందిన సిస్టర్ సబీనా సాధించిన ఘనత మాత్రం అందుకు భిన్నమైనది. అక్టోబరు 22న కేరళ రాష్ట్ర 'మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్' నిర్వహించారు. అందులో 55 ప్లస్ కేటగిరీలో హర్డిల్స్ పోటీ నిర్వహించారు. ఆ పోటీలో 57 ఏళ్ల సబీనా కూడా ఉన్నారు. పోటీ ప్రారంభమైంది. కాళ్లకి చెప్పులు లేకుండా, సాంప్రదాయ దుస్తులు ధరించిన సిస్టర్ సబీనా ఎంతో వేగంగా హర్డిల్స్‌ని దాటుకుంటూ గమ్యాన్ని చేరారు. పోటీలో ప్రథమంగా నిలిచారు. బంగారు పతకం సాధించిన సబీనా ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పిఇటిగా త్వరలో రిటైర్ అవుతున్న ఆమె సాధించిన ఈ ప్రతిభ అటు విద్యార్థులని, ఇటు సాధారణ ప్రజలని కూడా ప్రభావితం చేస్తోంది.

కాసర్‌గడ్ జిల్లా ఎన్నప్ర గ్రామం సబీనా సొంత ఊరు. వయనాడ్ ద్వారకాలో అప్పర్ ప్రైమరీ స్కూల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా 1993 నుండి విధులు నిర్వహిస్తున్నారు. బాల్యం నుండీ సబీనాకి ఆటలంటే ఆసక్తి. 9వ తరగతి నుండి క్రీడల్లో రాణించిన ఆమె, కాలేజీ స్థాయిలో పలు పోటీల్లో పాల్గొన్నారు. జాతీయస్థాయిలో హర్డిల్స్ ఆడిన అనుభవం ఆమెది. అయితే ఆ తరువాత బోధనపై దృష్టి పెట్టి క్రీడలని దూరంపెట్టారు. ఇది నా చివరి ఆట..: తాజాగా సాధించిన ఘనత గురించి సబీనా ఇలాచెబుతున్నారు 'ఇది నా చివరి ఆట. వచ్చేమార్చిలో నేను రిటైర్ అవుతున్నాను. రిటైర్ అయ్యేలోపు ఒక్కసారైనా పోటీలో పాల్గొనాలని అనుకున్నాను. అందుకే ఈ 'స్పోర్ట్స్ మీట్'కి వచ్చాను' అని అన్నారు.



దసరా నుంచి వందే భారత్ స్లీపర్

విజయవాడ, : ఏపీ ప్రజలకు భారీ గుడ్ న్యూస్. రైల్వేశాఖ సూపర్ న్యూస్ అందించనుంది. ఏపీ మీదుగా వందే భారత్ స్లీపర్ రైళ్లను నడిపేందుకు కసరత్తులు చేస్తోంది. విజయవాడ డివిజన్ మీదుగా ఏపీలో తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకుంది. దేశంలో తొలి స్లీపర్ రైలును ఈ ఏడాది జనవరిలో హౌరా-గువహతి మధ్య రైల్వేశాఖ ప్రవేశపెట్టింది. ప్రధాని మోదీ స్వయంగా దీనిని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ప్రస్తుతం ఏపీ మీదుగా సాధారణ వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం, తిరుపతి వరకు, కాచిగూడ నుంచి బెంగళూరు, నర్సాపురం నుంచి చెన్నైకు రైళ్లు నడుస్తున్నాయి. అయితే స్లీపర్ రైళ్లు లేకపోవడంతో ఇప్పుడు వాటిని కూడా తీసుకొచ్చేందుకు రైల్వేశాఖ ప్రయత్నాలు చేస్తోంది.దసరా నాటికి విజయవాడ మీదుగా వందే భారత్ స్లీపర్ రైలు అందుబాటులోకి తీసుకురావాలని రైల్వేశాఖ సన్నాహాలు చేస్తోంది. విశాఖపట్నం నుంచి బెంగళూరు, విజయవాడ నుంచి బెంగళూరు మధ్య ఈ రైళ్లను నడిపేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇక విజయవాడ నుంచి అయోధ్య, విజయవాడ నుంచి ఢిల్లీకి నడిపితే బాగుంటుందని మరికొంతమంది ప్రతిపాదిస్తున్నారు. దీంతో ఏ రూట్లో అనేది క్లారిటీ లేనప్పటికీ.. దసరా నాటికి ఏపీలో తొలి వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కనుందని తెలుస్తోంది. వందే భారత్ స్లీపర్ రైళ్లల్లో అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. మెరుగైన కుషనింగ్, లేటెస్ట్ ఇంటీరియల్స్, ఇంటర్నెట్, ఛార్జింగ్ పాయింట్లు, ఆటోమేటిక్ డోర్లు, ఎల్ఈడీ డోర్లు, ఎల్ఈడీ లైట్లు, సౌండ్ ప్రూఫ్, ప్రత్యేక సెన్సార్లు వంటివి ఉన్నాయి. విమానం తరహాలోనే



అత్యాధునిక సౌకర్యాలు ఉంటాయి.వందే భారత్ స్లీపర్ రైళ్లు గంటకు 160 నుంచి 180 కిలోమీర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఇందులో ఫస్ట్, సెకండ్, థర్డ్ ఏసీ బోగీలు ఉంటాయి. ఇప్పటికే ప్రారంభమైన హౌరా-గువహతి తొలి వందే భారత్ స్లీపర్ రైలులో మొత్తం 16 కోచ్‌లు ఉన్నాయి. ఈ ట్రైన్లో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. అయితే స్లీపర్ రైళ్లల్లో ఆర్ఏసీ, వెయిటింగ్ లిస్ట్ వంటివి ఉండవు. కన్ఫార్మ్‌డ్ టికెట్ ఉన్నవారిని మాత్రమే ప్రయాణానికి అనుమతిస్తారు. వీటిల్లో సౌండ్ ప్రూఫ్ సిస్టమ్ ఉండటంతో ఎలాంటి సౌండ్స్, కుదుపులు అనేవి ఉండవు. దీంతో రాత్రి సమయంలో ప్రశాంతంగా ప్రయాణం చేయవచ్చు. అటు సికింద్రాబాద్-ఢిల్లీ రూట్లో కూడా వందే భారత్ స్లీపర్ రైలు తీసుకురావాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే ప్రయత్నాలు చేస్తోంది.

రెండు ఎమ్మెల్సీ సీట్లకు 10 మంది పోటీ

విజయవాడ : కూటమి నేతలకు నామినేటెడ్ పదవులు ఊరిస్తున్నాయి. రాజ్యసభ ఎన్నికల సందడి ముగిసిన వెంటనే, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ రేను మొదలైంది. వచ్చేనెలలో ఇద్దరు ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. ఈ ఇద్దరూ గవర్నర్ కోటాలో ఎంపికైన వారే కావడంతో ఆ రెండు స్థానాలను అధికార కూటమి దక్కించుకునే పరిస్థితి ఉందని అంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత రెండు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేసే చాన్స్ రావడంతో కూటమి నేతలు ఎవరికి చాన్స్ ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. రెండేళ్లుగా పదవుల కోసం ఎదురుచూస్తున్న పలువురు నేతలు ఈ సారైనా అధిష్టానం తమకు అవకాశం ఇస్తుందా? లేక ఈ సారి కూడా 'సారీ' అంటూ చేతులు దులుపుకుంటుందా? అని టెన్షన్ పడుతున్నారు.వచ్చేనెల 27తో శాసనమండలిలో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా ఎంపికైన జకియా ఖానం, పండుల రవీంద్రబాబు పదవీకాలం ముగియనుందని శాసన మండలి రికార్డులు ద్వారా తెలుస్తోంది. దీంతో ఆ రెండుస్థానాల భర్తీకి జులైలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని అంటున్నారు. జూన్ లో 4 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరిగితే, పలువురు ఆశావహులు పోటీ పడ్డారు. కానీ, రకరకాల సమీకరణాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ నలుగురు అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ సమయంలో పలువురు ఆశావహులకు ఎమ్మెల్సీ అవకాశం ఇస్తామని హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. దీంతో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులపై వారు ఆశ పెట్టుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా మంది ఎమ్మెల్సీ పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. వీరిలో గత ఎన్నికల సమయంలో సీట్లు కోల్పోయిన త్యాగరాజులే ఎక్కువగా ఉన్నారు. ఇలా ఎమ్మెల్సీ పదవులు కోరుకుంటున్న వారిలో టీడీపీ నేతలే ఎక్కువగా ఉన్నారు. వీరిలో ప్రధానంగా మాజీ మంత్రి, సీనియర్ నేత దేవినేని ఉమాతోపాటు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే



వర్మ, బుద్ధా వెంకన్న, వంగవీటి రాధాకృష్ణ, మహాసేన రాజేశ్ వంటి వారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఈ ఐదుగురికి ఎమ్మెల్సీ పదవులు ఇస్తామని 2024 ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ హామీ ఇచ్చినట్లు గుర్తు చేస్తున్నారు.సాక్ష్యంగా నిలిచిన మరో వ్యక్తి ఉప ముఖ్యమంత్రి పవన్ కోసం టికెట్ వదులుకున్న పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ విషయంలో పార్టీ కేడర్ కూడా ఉత్కంఠగా ఎదురుచూస్తోందని అంటున్నారు. తాజాగా ఆయనను నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతల నుంచి కూడా తప్పించారు. దీంతో వర్మ త్యాగం నిష్ఫలం అయిందని అసంతృప్తి కేడర్ లో వ్యక్తమవుతోందని అంటున్నారు. అయితే వర్మకు తగిన న్యాయం చేయాలని ముఖ్య నేతలు ఇద్దరూ భావిస్తున్నారని చెబుతున్నారు. దీంతో ఈ సారి ఎమ్మెల్సీ చాన్స్ ఇస్తారా? లేదా? అన్నది ఆసక్తి రేపుతోంది.నిందితుడికి మరణ దండన ఖాయం చేసిన కోర్టు మరోవైపు మైలవరం సీటు వదులుకున్న దేవినేని ఉమా, విజయవాడ పశ్చిమ సీటును త్యాగం చేసిన బుద్ధా వెంకన్న, పి.గన్నవరం నుంచి పోటీకి అవకాశం దక్కినా, చివరి నిమిషంలో అధిష్టానం సూచనతో వెనక్కి తగ్గిన మహాసేన రాజేశ్ కూడా ఎమ్మెల్సీ ఆశావహులుగా గట్టి పోటీ ఇస్తున్నారని చెబుతున్నారు.

68 మండలాల్లో డేంజర్



విజయవాడ: ఏపీలో వర్షాభావం కనిపిస్తోంది. జూలై రెండవ వారం దాటుతున్న ఆశించిన స్థాయిలో వర్షాలు పడడం లేదు. సాగునీటి జలాశయాలు, ప్రాజెక్టుల్లో నీరు లేదు. డెడ్ స్టోరేజ్ కు చేరుకున్నాయి నిల్వలు. మరోవైపు ఖరీఫ్ సీజన్ కూడా ప్రారంభమైంది కానీ.. వర్షాలు లేక ఆశించిన స్థాయిలో పనులు ముందుకు వెళ్లడం లేదు. అల్పపీడనం ప్రభావంతో అక్కడక్కడ వర్షాలు పడ్డాయి కానీ.. ప్రస్తుతానికి ముఖం చాటేసాయి. వరి విత్తనాలు చల్లి వర్షం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు అన్నదాతలు. ప్రస్తుతం పరిస్థితి చూస్తుంటే మాత్రం ఖరీఫ్ ప్రమాదకరమే అని అర్థం అవుతోంది. ఈ తరుణంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమయింది. ఈ వాతావరణ విపత్తుని ఎదుర్కొనేందుకు సన్నద్ధం అవుతోంది. ప్రధానంగా ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించింది. అది మన రాష్ట్రంపై స్పష్టంగా కనిపించింది. నైరుతి రుతుపవనాల రాక కూడా ఆలస్యం అయ్యింది. జూన్ రెండో వారానికి రాష్ట్రానికి రుతుపవనాలు తాకాయి. తీవ్ర వర్షాభావం నెలకొంది. వర్షపాతం లోటు కనిపిస్తోంది. జూన్లో మైనస్ 25 వర్షపాతం లోటు నమోదు కాగా.. జూలైలో ఇప్పటివరకు మైనస్ 41 శాతం వర్షపాతం లోటు నమోదయింది. సాధారణంగా జూన్ నుంచి నవంబర్ వరకు నైరుతీ రుతుపవనాలు విస్తరిస్తాయి. ఖరీఫ్ కు ఇవే ప్రధానం. ఈ సీజన్ మొత్తం మైనస్ 27% వర్షపాతం లోటుతో ముగిసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.ఉమ్మడి 13 జిల్లాల్లో 68 మండలాలు ఉన్నాయి. అందులో ఎల్ నినో ప్రభావం 105 మండలాలపై తీవ్రంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. 208 మండలాలపై మాత్రం మధ్యస్థ స్థాయిలో ప్రభావం ఉండనుంది. ప్రధానంగా శ్రీ సత్య సాయి, అన్నమయ్య, అనంతపురం జిల్లాలపై ప్రభావం ఉండనుంది. మధ్యస్థ స్థాయి ప్రభావం కర్నూలు, నంద్యాల, చిత్తూరు, వైయస్సార్ కడప, తిరుపతి, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాలపై ఉండనుంది. నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. ప్రత్యామ్నాయ పంటలపై వ్యవసాయ శాఖ కీలక సూచనలు చేస్తోంది.

ఉరుములు, పిడుగులు.. ఆ జిల్లాలకు హై అలెర్ట్

ఏపీ వ్యాప్తంగా చల్లటి వాతావరణం కొనసాగుతోంది. అక్కడక్కడ వర్షాలు పడుతున్నాయి. కానీ పూర్తిస్థాయిలో మాత్రం కురవడం లేదు. ఇంకా వర్షపాతం లోటు కనిపిస్తోంది. ఇటువంటి సమయంలో ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెదర్ అప్డేట్ ఇచ్చింది. నాలుగు జిల్లాల్లో మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వానలు పడతాయని తెలిపింది. అయితే భారీ వర్షాలు నమోదు కావడం లేదు. ఎల్ నినో ప్రభావం స్పష్టంగా ఉంది. ఖరీఫ్ అదును దాటుతుండడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇదే పరిస్థితి మరికొన్ని రోజులపాటు కొనసాగితే ఇబ్బందికర పరిస్థితులు తప్పేలా లేవు. అయితే నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండడంతో కొంత ఆశలు రేగుతున్నాయి.ఐదు రోజులపాటు నైరుతీ రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈరోజు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల్లో చెదురు మధురుగా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేస్తోంది. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే ఛాన్స్ కనిపిస్తోంది. పిడుగులు పడే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచిస్తున్నారు. రైతులతోపాటు పశువుల కాపర్లు జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేస్తున్నారు.ఏపీ పై ఎల్ నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం తేలికపాటి వర్షాలు తప్ప.. భారీ వర్షాలు నమోదు కావడం లేదు. నైరుతి రుతుపవనాలు సైతం ఆలస్యం అయ్యాయి. పెద్దగా ప్రభావం సైతం కనిపించడం లేదు. ఖరీఫ్ పంటలపై ప్రభావం కనిపిస్తోంది. ఈ ఏడాది ఇలానే కొనసాగితే కష్టం అని రైతుల్లో ఒక రకమైన ఆందోళన నెలకొంది. మరోవైపు ఎల్ నినో హెచ్చరికల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ప్రత్యామ్నాయ పంటలను సూచించింది. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ శాఖ అధికారులు ఈ పంటలపై సూచనలు అందిస్తున్నారు. ప్రధానంగా రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాలో వర్షపాతం లోటు ఉంటుందని ముందుగానే అంచనా వేశారు.

ఆ ఇల్లే అందరికి ఆదర్శం

అనంతపురం, : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం కుర్లపల్లిలోని నాగప్ప కుటుంబం ఇప్పుడు అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఆరు తరాలుగా 80 మందికిపైగా కుటుంబ సభ్యులు కలిసి ఉంటూ.. ఉమ్మడి కుటుంబానికి సరైన నిర్వచనం చెప్తున్నారు. ఆ ఇంట్లో పిల్లాపెద్దా అందరూ కలిసి 85 మంది వరకూ ఉంటారు. వీరిలో 25 మంది వరకూ విద్యార్థులే కావడం విశేషం. ఈ కుటుంబానికి వేరువేరు చోట్ల కలిపి 127 ఎకరాల వరకూ భూమి ఉంది. మగాళ్లు అందరూ ఈ భూమిలో సేద్యం పనులు చూస్తుంటారు. వీరందరికీ వేరువేరుగా ఇళ్లు ఉన్నా కూడా.. వంట మొదలుకుని సేద్యపు పనులు, ఆదాయం వరకూ అంతా ఉమ్మడిగానే జరుగుతుంది.నాగప్ప ఉమ్మడి కుటుంబంలో మొత్తం 85 మంది సభ్యులు ఉన్నారు. వీరందరికీ వేర్వేరు ఇళ్లు ఉన్నాయి. అయితే అందరూ కలిసి ఒకేచోట వండుకుంటారు. కుటుంబంలోని మహిళలు అందరూ కలిసి.. ఉమ్మడి కుటుంబం మొత్తానికి కావాల్సిన వంట ఏర్పాట్లు చూస్తారు. ఒకే వంటగదిలో భోజనం తయారుచేస్తారు. కుటుంబం మొత్తానికి సరిపడాలంటే రోజూ 80 కిలోల బియ్యాన్ని వండాల్సి వస్తుందని మహిళలు చెప్తున్నారు. ఇక ఆదివారం రోజులలో నాన్ వెజ్ రుచిచూడాలంటే కనీసం 30 కేజీల మటన్ లేదా చికెన్ కావాల్సిందేనని చెప్తున్నారు. ఉదయం ఐదు గంటలకు మొదలుపెడితే రాత్రి 9 గంటల వరకూ వంటగదిలో పొయ్యి మంట మండాల్సిందేనట.అయితే ఆరు తరాలుగా.. వీరంతా కలిసి ఉండటానికి బావా బావమరుదులు తీసుకున్న నిర్ణయమే కారణమట.. ఆరునూరైనా మనం కలిసే ఉందామంటూ అరవై సంవత్సరాల కిందట తీసుకున్న నిర్ణయమే వీరంతా ఇలా కలిసి ఉండటానికి కారణంగా చెప్తున్నారు. ఈ కుటుంబానికి మూలమైన నాగప్పకు.. ఇద్దరు భార్యలు. పెద్ద భార్యకు ఒకే కుమార్తె. రెండో భార్యకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. అయితే తన పిల్లలు అందరూ ఒకేచోట కలిసి ఉండాలనే ఉద్దేశంతో నాగప్ప.. పెద్ద భార్య కూతురికి ఇల్లరికం పెళ్లి చేసి అల్లుడిని ఇంటికి తెచ్చుకున్నాడు. ఈ దంపతులకు నలుగురు మగపిల్లలు సంతానం.వీరిలోని హనుమంతరాయుడు.. నాగప్ప రెండో భార్య కొడుకు ముత్యాలప్ప (బావమరిది) కలిసి తమ తాతగారి మాట ప్రకారం ఉమ్మడి కుటుంబంగా కలిసి ఉండాలని నిర్ణయించుకున్నారు. అప్పటి నుంచి వీరంతా కలిసే ఉంటున్నారు. ఈ ఇంట్లో కూడా ఎక్కువగా ఇల్లరికం వివాహాలే జరుగుతుంటాయి. అలా కొడుకులు, మనవళ్లూ, మనవరాళ్లూ, మునిమనవరాళ్లూ ఇలా అందరూ కలిసి 85 మంది అయ్యారు.ఈ కుటుంబానికి 127 ఎకరాల భూమి ఉంది. అలాగే70 వరకూ గేదెలూ, 40 ఆవులూ, వేయికిపైగా గొర్రెలు, మేకలు ఉన్నాయి. సేద్యం ద్వారా ధాన్యం, కూరగాయలు పండిస్తున్నారు. ఇలా పండించిన వాటిలో కుటుంబ అవసరాలు పోనూ మిగతా వాటిని మార్కెట్లో విక్రయిస్తుంటారు. అలాగే నాలుగు ప్రైవేటు బస్సులను నడుపుతూ.. ఏటా 20 లక్షలు సంపాదిస్తున్నారు. ఇలా వచ్చిన ఆదాయాన్ని ఉమ్మడి కుటుంబంకోసం వెచ్చిస్తున్నారు. ఇక్కడ ఇంకో విశేషం ఏమిటంటే వేయి రూపాయలు దాటిన ఏ ఖర్చుకు అయినా.. కుటుంబ పెద్దలు హనుమంతరాయుడు, ముత్యాలప్పల నిర్ణయం తప్పనిసరి. అలా ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు నిలువెత్తు నిదర్శనంగా ఈ ఫ్యామిలీ నిలుస్తోంది.

బీజేపీ నేతల మౌనం ఎందుకో...



విశాఖపట్టణం: ఆంధ్రప్రదేశ్ బీజేపీలో ఏదో జరుగుతుంది. ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ పెద్దగా రాజకీయంగా యాక్టివ్ గా లేకపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. కూటమి ప్రభుత్వంపై ప్రత్యర్థులు విమర్శలు చేస్తున్నప్పటికీ దానికి సరైన కౌంటర్ మాత్రం ఇవ్వడం లేదు. బీజేపీ నేతల మౌనం వెనక అర్థం ఏంటన్నది ఇప్పటికీ కూటమిలోని ప్రధాన పక్షాలైన టీడీపీ, జనసేనలకు అర్థం కాకుండా ఉంది. రాష్ట్ర నేతలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారా? లేదా కేంద్ర నాయకత్వం నుంచి ఏమైనా ఆదేశాలు ఉన్నాయా? అన్న అనుమానం అందరిలోనూ కలుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు పూర్తి కావస్తున్నప్పటికీ కమలం పార్టీ రాష్ట్ర నేతలు మాత్రం సంతోషంగా లేరు. తమ నియోజకవర్గాల్లో... అనేక నియోజకవర్గాల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న చోట టీడీపీ, జనసేన నుంచి తమకు మద్దతు లభించడం లేదని రివర్స్ లో బీజేపీ నేతలు ఈ విధమైన నిరాసక్తతతో ఉన్నారని చెబుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో బీజేపీ పది స్థానాల్లో పోటీ చేసింది. ఎనిమిది స్థానాల్లో విజయం సాధించింది. అలాగే ఆరు లోక్ సభ స్థానాలకు పోటీ చేసి మూడింటిలోవిజయం సాధించింది. అనపర్తి నుంచి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , కైకలూరు నుంచి కామినేని శ్రీనివాస్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి సుజనా చౌదరి, ఆదోని నుంచి డా. పి.వి. పార్థసారథి, జమ్మలమడుగు నుంచి ఆదినారాయణ రెడ్డి, ధర్మవరం నుంచి సత్య కుమార్ యాదవ్, ఎచ్చెర్ల నుంచి నడుకుదిటి ఈశ్వరరావు ఎన్నికయ్యారు. విశాఖపట్నం ఉత్తరం నుంచి పెన్మెత్స విష్ణు కుమార్ రాజులు ఎన్నికయ్యారు. రాజమండ్రి పార్లమెంటు నుంచి దగ్గుబాటి పురంధేశ్వరి, అనకాపల్లి సీఎం రమేష్, నర్సాపురం నుంచి భూపతిరాజు శ్రీనివాసవర్మలు ఎన్నికయ్యారు. దీంతో పాటు మాధవ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు... కానీ ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలున్నప్పటికీ ఎవరూ పెద్దగా స్పందించడం లేదు. అనలు కూటమి ప్రభుత్వంతో తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. కూటమి ప్రభుత్వం పై వస్తున్న ఆరోపణల విషయంలోనూ పెద్దగా స్పందించడం లేదు. ఇందుకు ప్రధాన కారణం.. కూటమి సర్కార్ లో తమకు ప్రాధాన్యత దక్కకపోవడం ఒక కారణమయితే, మరొక ముఖ్యమైన కారణం.. తమ నియోజకవర్గాల్లో టీడీపీ ఇన్ ఛార్జుల పెత్తనం సాగుతుండటమేనని చెబుతున్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని కేంద్ర నాయకత్వానికి కొందరు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అయితే నయమనం పాటించాలని, రానున్న కాలంలో అంతా సర్దుకుంటుందని నాయకత్వం చెప్పిందట. అయినా సరే కూటమిలో మిత్రధర్మం పాటించకుండా వ్యవహరించడంపై టీడీపీ, జనసేనలో కొంత అసంతృప్తి అయితే మొదలయింది. తెలుగు రాష్ట్రాల్లో వర్షాభావం, రుతుపవనాల లోపం వల్ల వ్యవసాయానికి తీవ్ర ఆటంకం కలిగి కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి.

ఏజెన్సీ ప్రాంతాలపై జనసేన కన్ను

విశాఖపట్టణం, : ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఏజెన్సీ ప్రాంతాలపై అధికార కూటమి ప్రత్యేక దృష్టి సారించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గత ఎన్నికల ఫలితాలను విశ్లేషించిన తర్వాత గిరిజన నియోజకవర్గాల్లో పార్టీ బలాన్ని మరింత పెంచాలని ప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని చెబుతున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ బాధ్యతలో కీలక పాత్రను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అప్పగించినట్లు ప్రచారం జరుగుతోంది.ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల బాధ్యతలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్ ఇటీవల ఎక్కువగా గిరిజన ప్రాంతాల్లో వర్యటిస్తూ స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నారని సమాచారం. రహదారులు, తాగునీరు, విద్యుత్, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని చెబుతున్నారుప్రత్యేకించి ఎన్నో దశాబ్దాలుగా సరైన రోడ్డు సౌకర్యం లేని గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలుస్తోంది. "అడవి తల్లి బాట" వంటి కార్యక్రమాల ద్వారా మారుమూల ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానం చేసే పనులు వేగవంతం చేసినట్లు అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ చర్యలతో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధిపై ప్రజల్లో సానుకూల స్పందన పెరుగుతుందని కూటమి నాయకులు భావిస్తున్నారు.అభివృద్ధితో పాటు గిరిజనులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు సమాచారం. ముఖ్యంగా అడవి ప్రాంతాల్లో ఏనుగుల సంచారం వల్ల పంటలు, ఆస్తులకు కలుగుతున్న నష్టాన్ని తగ్గించే చర్యలు, విద్యుత్ సౌకర్యాల విస్తరణ, గ్రామీణ కనెక్టివిటీ పెంపు వంటి అంశాలపై సంబంధిత శాఖలు పనిచేస్తున్నాయని చెబుతున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రజలతో మరింత సన్నిహిత సంబంధాలు ఏర్పడతాయని అధికార పార్టీ అంచనా



వేస్తోంది.రాజకీయంగా పరిశీలిస్తే, 2009 నుంచి ఏజెన్సీ నియోజకవర్గాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభావం ఎక్కువగా కొనసాగిందని ఎన్నికల ఫలితాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. 2024 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి మంచి ఫలితాలు సాధించినప్పటికీ, అరకు పార్లమెంట్ స్థానం మాత్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖాతాలోకి వెళ్లడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వచ్చే ఎన్నికల నాటికి ఏజెన్సీ ప్రాంతాల్లో పార్టీ బలాన్ని పెంచుకోవాలనే లక్ష్యంతో కూటమి ముందుకు సాగుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు చేరువయ్యే అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక సమస్యల పరిష్కారం, గిరిజన సంక్షేమంపై ప్రత్యేక దృష్టి వంటి అంశాల ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలని అధికార పార్టీ ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్నారు.మరోవైపు విపక్షం కూడా ఈ ప్రాంతాల్లో తన బలాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తోంది. దీంతో రానున్న రోజుల్లో ఏజెన్సీ నియోజకవర్గాలు రాష్ట్ర రాజకీయాల్లో మరింత కీలకంగా మారే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలే భవిష్యత్ ఎన్నికల్లో ఈ ప్రాంత ఓటర్ల తీర్పును ప్రభావితం చేసే ప్రధాన అంశాలుగా నిలిచే అవకాశముందని భావిస్తున్నారు.

చమురుపైనే చూపంతా..!



న్యూఢిల్లీ: వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురోను అరెస్ట్ చేయడానికి కారణంగా డ్రగ్స్ బూచిని చూపిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అసలు లక్ష్యం ఆ దేశంలోని భారీ చమురు నిక్షేపాలను కొల్లగొట్టడమేనని విశ్లేషకులు అంటున్నారు! అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. మదురో నియంత, కిరాతకుడు అనే మాట నిజమే కానీ, ప్రెసిడెంట్ ట్రంప్ చేసిన పని చట్టవిరుద్ధం, నిర్లక్ష్యపూరితం అని విమర్శించారు. యూఎస్ సెనేటర్ బెర్నీ శాండర్స్ ఇచ్చిన పోస్ట్‌లో, వేరొక దేశంపై దాడి చేసే అధికారం ట్రంప్‌నకు లేదని పేర్కొన్నారు. ఇప్పుడు తన నియంత్రణలో ప్రపంచంలోనే భారీ చమురు నిక్షేపాలు ఉన్నాయని, వీటి విలువ రూ.1,557 లక్షల కోట్లు అని ట్రంప్ మీడియాకు తెలిపారు. అమెరికాకు చెందిన పెద్ద ఆయిల్ కంపెనీలు వెనెజువెలాకు వెళ్తాయని, బిలియన్ల డాలర్లు ఖర్చుపెట్టి, సొమ్ము సంపాదించుకుంటాయని చెప్పారు. వెనెజువెలాలో ఎంత చమురు ఉంది?: అమెరికా ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మిని(స్టేషన్ ప్రకారం, వెనెజువెలాలో 300 బిలియన్ బ్యారెళ్ల కన్నా ఎక్కువ చమురు నిక్షేపాలు ఉన్నాయి. ప్రపంచంలోని మొత్తం చమురు నిల్వల్లో ఇది 20 శాతం. దీని విలువ రూ.1,557 లక్షల కోట్లు అని అంచనా. ఈ చమురు హెవీగా ఉంటుంది, విద్యుదుత్పత్తి కేంద్రాలు, సిమెంట్ పరిశ్రమలు, నౌకలు, రోడ్డు నిర్మాణం, వాటర్‌ప్రూఫింగ్‌ల కోసం కూడా వాడతారు. అమెరికాకు 50 బిలియన్ బ్యారెళ్ల చమురు నిక్షేపాలు ఉన్నాయి. ఇది లైట్, స్వీట్ క్రూడ్. పెట్రోలు తయారీకి ఇది సరైనదే. ఇతర ఉత్పత్తుల తయారీకి అనువైనది కాదు. వెనెజువెలాలో రోజుకు 1 మిలియన్ బ్యారెళ్ల చమురు మాత్రమే ఉత్పత్తి అవుతుంది. అంటే ప్రపంచం మొత్తం మీద రోజుకు ఉత్పత్తి అయ్యే చమురులో కేవలం 0.8 శాతం మాత్రమే వెనెజువెలాలో ఉత్పత్తి అవుతుంది.

చమురు ఉన్నా వెనెజువెలాకు ఈ దుస్థితి ఎందుకు?: ప్రపంచంలో అత్యధిక చమురు నిక్షేపాలు ఉన్న వెనెజువెలా తలసరి ఆదాయం విషయంలో 2025లో ప్రపంచంలో 127వ స్థానంలో ఉంది. దేశ జనాభాలో 90 శాతం మంది పేదలే. 2018లో ద్రవ్యోల్బణం 1.7 మిలియన్ శాతానికి చేరుకుంది. ఫలితంగా 50,000; 1,00,000 డినామినేషన్ నోట్లను ప్రభుత్వం ముద్రించింది. కోడిగుడ్లు కొనడానికి ప్రజలు 1,00,000 విలువ గల నోట్లను 20 తీసుకోవలసి వచ్చేది. ప్రభుత్వ నిర్లక్ష్యం, అవినీతి వల్ల దేశం ఈ దుస్థితిలో ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం చమురుపైన మాత్రమే ఆధారపడింది. 1970వ దశకంలో ఈ దేశంలో రోజుకు 3.5 మిలియన్ బ్యారెళ్ల చమురు ఉత్పత్తి జరిగేది. అంటే, ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న చమురులో సుమారు 7 శాతం అన్నమాట. క్రమంగా చమురు ఈ దేశ అతి పెద్ద బలహీనతగా మారింది. చమురు పరిశ్రమను 1976లో జాతీయీకరణ చేశారు. పీడీవీఎస్ఏ అనే ప్రభుత్వ కంపెనీని ఏర్పాటు చేశారు. 2002-03లో సమ్మె జరిగింది. ప్రభుత్వం 18,000 మంది వర్కర్లను తొలగించింది. చమురు నుంచి బిలియన్ల డాలర్లు సంపాదించినప్పటికీ, నిధులను పొదుపు చేయలేదు. 1980వ దశకంలో ధరలు పతనమవడంతో, మొత్తం వ్యవస్థ కుప్పకూలింది, ప్రజాగ్రహం వెల్లువెత్తింది. 1992లో ప్రజలు ప్రెసిడెంట్ హ్యూగో ఛావెజ్‌పై తిరుగుబాటు చేశారు. కానీ విఫలమయ్యారు. 2004-2008 మధ్య కాలంలో చమురు ధరలు బ్యారెల్‌కు 140 డాలర్లకు పెరిగాయి. భారీ లాభాలు రావడంతో, ప్రభుత్వం ఉచిత గృహ నిర్మాణం, ఆరోగ్య సంరక్షణ, చౌక ధరలకు ఆహారం పథకాలను ప్రవేశపెట్టింది. ల్యాప్‌టాప్‌లు, నిత్యావస వస్తువులను పంపిణీ చేసింది.ప్రభుత్వం బలవంతంగా ఆహార ధరలను తగ్గించింది. ప్రైవేట్ కంపెనీలు నష్టాల్లో కూరుకుపోయాయి. ఫలితంగా ఉత్పత్తిని నిలిపేశాయి. ప్రభుత్వం చమురు ద్వారా వచ్చిన సొమ్ముతో అన్నిటినీ దిగుమతి చేసుకోవడం ప్రారంభించింది. దేశంలోని పరిశ్రమలు మూతపడ్డాయి, నిరుద్యోగం పెరిగిపోయింది. పీడీవీఎస్ఏని ఏర్పాటు చేసిన తర్వాత చాలా విదేశీ కంపెనీలు ఉత్పత్తిని నిలిపేశాయి. ప్రభుత్వం వాటి ప్లాంట్లను స్వాధీనం చేసుకుంది. ఆ తర్వాత విదేశీ పెట్టుబడులు చెప్పుకోదగ్గ స్థాయిలో రాలేదు. నైపుణ్యం గల ఇంజినీర్లు, నిపుణులు పీడీవీఎస్ఏని వదిలిపెట్టారు, వారి స్థానాల్లో రాజకీయ ప్రేరేపిత నియామకాలు జరిగాయి. కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టలేదు, మెషినరీని మెయింటెయిన్ చేయలేదు. ఫలితంగా చమురు వెలికితీత సామర్థం తగ్గుతూ వచ్చింది. 50 ఏళ్ల నుంచి పైప్‌లైన్లను అప్‌డేట్ చేయలేదని, రిఫైనరీలు దయనీయస్థితిలో ఉన్నాయని పీడీవీఎస్ఏ సర్ది చెప్తున్నది. మోలిక సదుపాయాల పునరుద్ధరణ, ఉత్పత్తి పునఃప్రారంభం కోసం 58 బిలియన్ డాలర్ల మేరకు ఖర్చవుతుంది.అమెరికా ఆంక్షలు..: గతంలో వెనెజువెలా చమురుకు అతి పెద్ద కొనుగోలుదారు

అమెరికా. ఛావెజ్ విధానాలు, ప్రకటనల వల్ల ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఆ తర్వాత వెనెజువెలా చమురుకు అతి పెద్ద కొనుగోలుదారుగా చైనా మారింది. చమురుకు బదులుగా 10 బిలియన్ డాలర్ల రుణాలను చైనా ఇచ్చింది. 2018లో వెనెజువెలా ప్రభుత్వం అమెరికన్‌డాలర్లలో వ్యాపారాన్ని నిషేధించింది. ఒక డాలర్‌కు 10 బొలివర్స్ ఎక్సేంజ్ రేట్‌ను నిర్ణయించింది. కానీ మార్కెట్ రేటు ఒక డాలర్‌కు 1,000కిపైగా బొలివర్లు ఉంది. 2019 తర్వాత అమెరికా, ఇతర దేశాలు వెనెజువెలా ఆయిల్ కంపెనీపై ఆంక్షలు విధించాయి. దీంతో చమురు అమ్మకాలు, పెట్టుబడులను ఆకర్షించడం కష్టంగా మారింది. వీటన్నిటి వల్ల వెనెజువెలా దయనీయ స్థితికి చేరింది. వెనెజువెలా నియంత్రణతో అమెరికాకు ప్రయోజనం ఏంటి?: వెనెజువెలాలో సుమారు 303 బిలియన్ బ్యారెళ్ల క్రూడాయిల్ ఉంది.

టార్గెట్ కమ్మ సామాజిక వర్గం!

గుంటూరు: ఏపీలో రాజకీయాలు అంటేనే సామాజిక సమీకరణలపై ఆధారపడి ఉంటాయి. ఇక్కడ సామాజిక వర్గాలు రాజకీయాలను శాసిస్తుంటాయి. ఫలానా కులం ఫలానా పార్టీ అని చాలా సులువుగా చెప్పవచ్చు. కమ్మ సామాజిక వర్గం అయితే తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే రెడ్డి సామాజిక వర్గం.. కాపులంటే జనసేన.. ఇలా రకరకాలుగా విశ్లేషించుకోవచ్చు. అయితే ఒక రాజకీయ పార్టీకి బలమైన మద్దతుదారులుగా సామాజిక వర్గాలు ఉంటాయి. ఇవి సహజం కూడా. అయితే కొన్ని సామాజిక వర్గాలు కొన్ని పార్టీలను విపరీతంగా ద్వేషిస్తుంటాయి. 2019లో రెడ్డి సామాజిక వర్గం టిడిపిని ద్వేషించింది. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కమ్మ సామాజిక వర్గం ద్వేషించింది. అయితే రాజకీయ పార్టీలకు సామాజిక వర్గాల మద్దతు మాట అటుంచితే.. శత్రువులుగా మారిపోవడం ఇటీవల పరిపాటిగా మారింది. అందుకే పార్టీలు ఇప్పుడు సామాజిక వర్గాల వ్యతిరేకి అనే ముద్ర పోగొట్టుకునేందుకు ఎక్కువ ప్రయత్నాలు చేస్తుంటాయి. ఇప్పుడు అదే ప్రయత్నంలో ఉన్నారు వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బలంగా పనిచేసింది కమ్మ సామాజిక వర్గం. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడిన కమ్మ సామాజిక వర్గం వ్యక్తులు ఏకతాటిపైకి వచ్చారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. దీనికి కారణం లేకపోలేదు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కమ్మ సామాజిక వర్గం ఒక రకమైన దాడి జరిగింది. వారి ఆర్థిక మూలాలపై దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆ సామాజిక వర్గానికి చెందిన వారి పరిశ్రమలను వెళ్ళగొట్టారు. వీటన్నింటికీ తోడు చంద్రబాబును జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారన్న కసితో కమ్మ సామాజిక వర్గం ఒకే తాటి పైకి వచ్చింది. అయితే 2019లో రెడ్డి సామాజిక వర్గం చేసిన ఫైట్.. 2024 ఎన్నికల్లో కనిపించలేదు. అది జగన్మోహన్ రెడ్డికి మైనస్ గా మారింది. వాస్తవానికి ఏ సామాజిక వర్గాన్ని దూరం చేసుకోవాలని వ్యూహం ఉండదు ఏ రాజకీయ పార్టీకి. అందుకే జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లుగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు.

హ్యూమన్ ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన

సోషలో మీడియా ద్వారా యువత టార్గెట్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ

విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో మనుషుల అక్రమ రవాణా పై అవగాహన పెంచేందుకు ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కీలక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో శైలజ నేతృత్వంలో రైల్వే పోలీసులతో కలిసి విజయవాడలో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు, గుర్తింపు విధానాలపై కూడా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే డివిజనల్ అధికారులతో కలిసి పనిచేస్తున్నామని, ముఖ్యంగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాయపాటి శైలజ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమిళనాడుకు చెందిన పీఎం నాయక్ హాజరయ్యారని పేర్కొన్నారు. ట్రాఫికింగ్ అంటే.. ఒకే రకమైన నేరం కాదని, ఇది అనేక రూపాల్లో జరుగుతుందని రాయపాటి శైలజ వ్యాఖ్యానించారు. విద్యార్థులను విదేశాలకు పంపిస్తామని చెప్పి మోసం చేస్తున్నారని తెలిపారు. పలు మార్గాల్లో ట్రాఫికింగ్ జరుగుతుంతోందని వెల్లడించారు. ముఖ్యంగా, బాధితులను గుర్తించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ట్రాఫికింగ్ మాఫియా తమ విధానాలను మార్చుకుంటున్నాయని, సోషల్ మీడియా ద్వారా కూడా యువతను టార్గెట్ చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా బీటెక్ చదువుతున్న విద్యార్థులను విదేశాలకు తీసుకెళ్లి, వారిని సైబర్ నేరాల్లో పాల్గొనేలా చేస్తున్నారన్నారు. ఇది సాధారణంగా కనిపించని కొత్త రకం ట్రాఫికింగ్ అని, దీనిపై ప్రత్యేక అవగాహన అవసరమని తెలిపారు. ట్రాఫికింగ్ బాధితులను గుర్తించడం మాత్రమే కాకుండా, వారిని సైకలాజికల్‌గా ఎలా డీల్ చేయాలో కూడా ఈ కార్యక్రమంలో వివరించామని రాయపాటి శైలజ పేర్కొన్నారు. బాధితులు మానసికంగా చాలా ఒత్తిడిలో ఉంటారని, అందుకే వారికి సహాయం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించేందుకు టెక్నాలజీని కూడా ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా విశాఖపట్నంలో రోబోటిక్ సిస్టమ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇది భవిష్యత్తులో ట్రాఫికింగ్‌ను అరికట్టడంలో కీలక పాత్ర పోషించవచ్చని అభిప్రాయపడ్డారు.

వలంటీర్ల వ్యవస్థ ముగింపేనా..!



విశాఖపట్టణం, : వాలంటీర్ వ్యవస్థ.. వైసీపీ హయాంలో పెన్షన్ల పంపిణీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చేందుకు వైసీపీ ఏర్పాటు చేసిన ఔట్ సోర్సింగ్ వ్యవస్థ. ఈ వాలంటీర్ సిస్టమ్‌ను వైసీపీ దుర్వినియోగం చేసిందన్నదానిపైనే ఏపీ ఎన్నికల వేళ పెద్దఎత్తున చర్చ జరిగింది. వాలంటీర్ల సెంట్రిక్‌గానే ఎలక్షన్ ప్రచారం నడిచింది. ఈ నేపథ్యంలో కూటమి వాలంటీర్లపై అప్పట్లోనే సీరియస్ కామెంట్స్ చేసింది. ఇక పవర్‌లోకి వచ్చాక వాలంటీర్ల ముచ్చటే తీయకుండా సున్నితంగా ఆ సిస్టమ్‌కు చెక్ పెట్టగలిగింది.వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని అప్పట్లో సర్పంచ్‌లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరగా క్లియర్ కట్ క్లారిటీ ఇచ్చేశారాయన. అసలు వా ళు ఉద్యోగంలో ఉంటే రద్దు చేయవచ్చని, కానీ అసలు వ్యవస్థలోనే లేరని చెప్పేశారు. దీంతో కూటమి సర్కార్ వాలంటీర్ వ్యవస్థకు మంగళం పాడినట్లేనని విమర్శించింది వైసీపీ. తాము లక్షల మంది వాలంటీర్లను పెట్టి ప్రజలకు ప్రభుత్వ సేవలను దగ్గర చేస్తే కూటమి సర్కార్ ప్రజలను ఇబ్బంది పెడుతోందని అటాక్ చేసింది. అయితే ఇప్పుడు వైసీపీ కూడా వాలంటీర్ వ్యవస్థపై యూటర్న్ తీసుకుంది. అప్పుడు జరిగిన డ్యామేజ్‌ను కవర్ చేసుకునేందుకు క్యాడర్ మనసు గెలుచుకునేందుకు సరికొత్త స్టేట్‌మెంట్స్‌తో ఇండికేషన్స్ పంపిస్తోంది.గత ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమికి వాలంటీర్ వ్యవస్థే కారణమని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఈ మధ్య కామెంట్స్ చేశారు. పాలనలో ప్రజాప్రతినిధులకు, నాయకులకు ఎటువంటి ప్రాధాన్యం లేకపోవడంతో ప్రజలకు దూరమై, ఓడిపోయామన్నారు. వాలంటీర్ వ్యవస్థతో ప్రజలకు మేలు జరిగి, వైసీపీకి నష్టం జరిగిందన్నారు గుడివాడ. ఈ సమస్యను అధినేత జగన్ కూడా గుర్తించారని, మరోసారి ఇటువంటి పొరపాటు జరక్కుండా చూసుకుంటారని చెప్పారు. 2029 ఎన్నికల తర్వాత మళ్లీ వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చే ప్రసక్తే ఉండదని, అధినేత జగన్ కూడా ఈ విషయమై స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని మాజీ మంత్రి తేల్చిచెప్పారు.ఏపీలో 2019 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చింది. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్‌ను పెట్టి వారి ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు దగ్గరయ్యేలా చేసింది. దీంతో ప్రజలకు వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులకు మధ్య దూరం పెరిగిందన్న అభిప్రాయాలు ఉన్నాయి. వాలంటీర్లకు ప్రాధాన్యం ఇవ్వడంపై వైసీపీ క్యాడర్ హర్ట్ అయిందని పార్టీకి, కార్యకర్తల మధ్య ఎమోషనల్ గ్యాప్ వచ్చిందన్న టాక్ ఉండేది. అందుకే 2019 ఎన్నికలకు ముందు కష్టపడి పనిచేసిన కార్యకర్తలు 2024కు వచ్చేసరికి డీలా పడిపోయారని అంటుంటారు.ఇప్పటివరకు ప్రచారంలో ఉన్న ఈ వాస్తవాలను ఇప్పుడు వైసీపీ కూడా గుర్తించినట్లు కనిపిస్తోంది. దీంతో వాలంటీర్ వ్యవస్థను తెచ్చి మళ్లీ పాత తప్పు చేయకూడదని వైసీపీ డిసైడ్ చేసుకున్నట్లు చెబుతున్నారు. గుడివాడ అమర్‌నాథ్ కామెంట్స్‌ను బట్టి చూస్తే..ఏపీలో వాలంటీర్ వ్యవస్థ పూర్తిగా ముగిసిన అధ్యాయమేనన్న క్లారిటీ వచ్చేసింది. తెరమరుగైన వాలంటీర్ల వ్యవస్థను తిరిగి కొనసాగించే అవసరం, అవకాశమే లేదని వైసీపీ నేతలు కూడా డిసైడ్ కావడంతో వాలంటీర్ వ్యవస్థ చరిత్రగానే మిగిలిపోనుంది. వైసీపీ ఇచ్చిన క్లారిటీతో కూటమికి పాజిటివ్‌గా మారే ఛాన్స్ ఉందంటున్నారు. మళ్లీ పవర్‌లోకి వస్తే వాలంటీర్ వ్యవస్థను తెస్తామని వైసీపీ చెప్తే గనుక అదీ మళ్లీ ఎలక్షన్ ఎజెండాగా మారే అవకాశం ఉంటుంది. వాలంటీర్లు లక్ష మంది వరకు ఉంటారు. పైగా వాలంటీర్ వ్యవస్థ ఉన్నప్పుడు ప్రజలకు నేరుగా సేవలు అందాయన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మళ్లీ వాలంటీర్ వ్యవస్థను తీసుకొస్తామని వైసీపీ చెప్పినా..వాలంటీర్లకు ఎన్నికల ముందు కూటమి ఇచ్చినా హామీలను గుర్తు చేసినా..పొలిటికల్ ఫైట్‌కు దారితీసేది. కానీ వైసీపీనే వాలంటీర్ వ్యవస్థకు మంగళం అని చెప్పేడయం పొలిటికల్ ఇంట్రెస్టింగ్ టాపిక్‌గా మారింది.

మట్టి'మనుషులకు చట్టసభల్లో చోటేది?



తెలంగాణ జనాభాలో కుమ్మరి/శాలివాహన సామాజికవర్గం వాటా 1.2 శాతం ఉన్నందున దామాషా పద్ధతి ప్రకారం.. కనీసం 1 నుంచి 2 ఎమ్మెల్యే సీట్లు ఆ వర్గానికి దకాలి. 17 ఎంపీ సీట్లు ఉన్నందున ఐదు లోక్‌సభ ఎన్నికలకు ఒకసారి రొటేషన్ పద్ధతిలో ఒక స్థానం ఉండాలి. చట్టసభల్లో నేరుగా ఎన్నికయ్యే అవకాశం లేనప్పుడు నామినేటెడ్ కోటాలో శాసనమండలిలో కనీసం ఒక సీటు అయినా కేటాయించి వారి రాజకీయ శూన్యత్వాన్ని భర్తీ చేయాలి. కానీ, రాష్ట్రంలో 4,31,363 (1.2 శాతం) జనాభా ఉన్న కుమ్మరి సామాజికవర్గానికి చట్టసభల్లో ఒక సీటు కూడా దకకటం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల నుంచి ఇప్పటికీ కుమ్మరి సామాజికవర్గం ఒక నిశ్శబ్ద ఓటుబ్యాంకుగానే మిగిలిపోయింది. ఉమ్మడి ఏపీలో 294 అసెంబ్లీ స్థానాలు ఉన్నప్పటికీ, కుమ్మరి కులస్తులకు ఎమ్మెల్యే టికెట్లు దక్కలేదు. జనాభాపరంగా బీసీ-బీ క్యాటగిరీలో ఉన్న వీరు, రాజకీయంగా బలంగా ఉన్న ఇతర బీసీ కులాల నీడలోనే ఉండిపోయారు. కాంగ్రెస్ లేదా టీడీపీ వంటి ప్రధాన పార్టీలు వీరిని కేవలం స్థానిక సంస్థల స్థాయికే పరిమితం చేశాయి. నామినేటెడ్ పదవుల్లో కూడా వీరికి దకిన వాటా నామమాత్రమే. కుమ్మరి సామాజికవర్గానికి చెందిన బలమైన నేత ఐలాపురం వెంకయ్య శాసనమండలి సభ్యునిగా ఎనిమిదేండ్లపాటు పనిచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా తాడూరి శ్రీనివాస్‌కు కేసీఆర్ అవకాశం కల్పించారు. కుమ్మరి కులానికి ఆత్మగౌరవ భవనం కేటాయించారు. రాష్ట్రమంతటా కుమ్మరి జనాభా విస్తరించి ఉన్నది. కానీ, ఏ ఒక నియోజకవర్గంలోనూ గెలుపోటములను శాసించే స్థాయిలో లేదు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 94 మంది కుమ్మరి కులస్తులు సర్పంచులుగా ఎన్నికయ్యారు. పలు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోనూ కార్పొరేటర్లుగా, కౌన్సిలర్లుగా గెలిచి సత్తాచాటారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన సీపెక్ డాటా గణాంకాలను పరిశీలిస్తే, సామాజికంగా, ఆర్థికంగా కుమ్మరులు నిలకడగా ఉన్నప్పటికీ రాజకీయంగా ఈ కులం తీవ్ర వివక్షకు గురవుతున్నట్టు కనిపిస్తున్నది. రాష్ట్రం మొత్తం జనాభాలో కుమ్మరుల వాటా 1.2 శాతం. వీరి ఆర్థిక స్థితిగతులు మెరుగ్గానే ఉన్నాయి. రాష్ట్రంలోని మొత్తం భూమిలో 1.4 శాతం భూమి వీరి హస్తగతమై ఉన్నది. జనాభా నిష్పత్తి కంటే ఎకువ భూమిని కలిగి ఉండి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో తమదైన ముద్ర వేస్తున్నప్పటికీ, రాజకీయంగా మాత్రం వీరి గొంతు చట్టసభలకు చేరడం లేదు. కేవలం ఓటుబ్యాంకుగానే కాకుండా, చట్టసభల్లో నిర్ణయాత్మక శక్తులుగా కుమ్మరులను గుర్తించినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుంది.

వైసీపీ కిం కర్తవ్యం



విజయవాడ, : ప్రస్తుతం దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియ మీద రాజకీయ చర్చ సాగుతోంది. అధికార ఎన్డీయే తీసుకున్న విధానం పట్ల ఇండియా కూటమిలో తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాలు అయితే తమ సీట్లు పెద్ద ఎత్తున తగ్గి రాజకీయంగా అభివృద్ధి పరంగా ఇబ్బంది అవుతుందని కూడా ఆందోళన చెందుతున్నాయి. దక్షిణాదిలోనే ఎక్కువగా ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. అయితే ఇందులో ఇండియా కూటమిలో ఉన్న డీఎంకే లాంటివి పూర్తిగా యాంటీ స్టాండ్ తీసుకుంటే అన్నా డీఎంకే జేడీఎస్, టీడీపీ జనసేన వంటివి జై కొడుతున్నాయి. అయితే చిత్రంగా తటస్థంగా ఉన్న వైసీపీ మాత్రం డీలిమిటేషన్ మీద కేంద్రం అనుసరిస్తున్న విధానానికి అనుకూలంగా స్పందిస్తోంది. అదే సమయంలో తెలంగాణాలో ఉన్న మరో ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ అయితే బిల్లు స్వరూప స్వభావాలను చూసి మాత్రమే ఏ సంగతీ చెబుతామని అంటోంది: దేశంలో కొత్తగా సీట్లు పెరిగితే మంచిదే కదా ఎంత మంది యువతకు కొత్త వారికి అవకాశాలు వస్తాయని వైసీపీ అంటోంది. అంతే కాదు చిన్న నియోజకవర్గాల వల్ల అభివృద్ధి కూడా సాగుతుందని చెబుతోంది. కేంద్ర ప్రభుత్వం అసెంబ్లీ పార్లమెంట్ సీట్ల పునర్ విభజన చేసే విధానం పట్ల సంతృప్తిగా ఉన్నామని ఆ పార్టీ నేత సజ్జల రామక్రిష్ణారెడ్డి ప్రకటించడం విశేషం. నిజం చెప్పాలీ అంటే ప్రాంతీయ పార్టీల పట్టుని దెబ్బ తీసే విధంగా డీలిమిటేషన్ ప్రక్రియ ఉండబోతోంది అని అంతా అంటున్న నేపథ్యం ఉంది. స్టాలిన్ విజయ్ వంటి ప్రాంతీయ పార్టీల నేతలు వ్యతిరేకిస్తూ వైసీపీ ఓకే చెప్పడమే అసలైన ట్విస్ట్ ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అయితే డీలిమిటేషన్ మీద ఆచీ తూచీ స్పందించారు. కేంద్రం ప్రవేశపెడుతున్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము మద్దతు ఇస్తున్నట్లుగా ప్రకటించిన బీఆర్ఎస్ డీలిమిటేషన్ విషయంలో మాత్రం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించడం విశేషం. డీలిమిటేషన్ బిల్లులో పేర్కొన్న అంశాలు అన్నీ చూసిన మీదటనే పార్టీ ఒక నిర్ణయం తీసుకుంటుందని కేసేఅర్ చెప్పడం విశేషం. సహేతుకంగా డిమాండ్ఇదిలా ఉంటే ప్రస్తుతం 543 ఎంపీలు దేశంలో ఉంటే సౌత్ స్టేట్స్ నుంచి 24 శాతం మంది ఎంపీల ప్రాతినిధ్యం ఉంది. ఆ శాతం తగ్గకుండా 50 శాతం సీట్లు పెంచాలని బీఆర్ఎస్ కోరుతోంది. అది కూడా 2011 జనాభా లెక్కల ప్రకారం అయితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని బీఆర్ ఎస్ అంటోంది. మొత్తం మీద డీలిమిటేషన్ విషయంలో బీఆర్ ఎస్ నిర్మాణాత్మకంగానే వ్యవహరించాలని చూస్తోంది. అలాగే ప్రాంతీయ పరమైన అవసరాలను పరిగణనలోకి తీసుకుంటోంది. వైసీపీ మాత్రం ఎన్డీయేకు ఔట్ రేట్ గా మద్దతు ఇవ్వడమే చర్చనీయాంశంగా ఉంది.

స్వరరాగాల సుర సుర..



ప్రసిద్ధ దేవాలయాల్లో నిక్షిప్తమై ఉండే నేలమాళిగలు, వాటిలో దాగుండే నిధి నిక్షేపాలు, వాటి వెనుక రహస్యాలు, దైవ నిర్ణయాలు.. తదితర అంశాల కలబోతగా రూపొందుతున్న పానిండియా మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్ 'నాగబంధం'. విరాట్‌కర్ణ కథానాయకుడిగా అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి కిశోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి నిర్మాతలు. నభా నటేష్, ఐశ్వర్యమేనన్ కథానాయికలు. జులై 3న సినిమా విడుదల కానున్నది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ సినిమా నుంచి రెండో పాటను ఈ నెల 19న విడుదల చేయనున్నారు. 'సుర సుర' అంటూ సాగే ఈ పాటను.. సంప్రదాయ పెళ్లి సంబరాల ఆనందోత్సాహాలను ప్రతిబింబించేలా భారీ సెట్స్, గ్రాండ్ విజువల్స్‌తో రూపొందించారు.

జునైద్ కుమార్ అభే సంగీతం, గణేశ్ ఆచార్య కొరియోగ్రఫీ ఈ పాటకు హైలైట్స్‌గా నిలువనున్నాయి. అనురాగ్ కులకర్ణి, కాలభైరవ, మంగ్లీ, సాహితి చాగంటి, కనకవ్వ, నల్గొండ గద్దర్ ఈ పాటను ఆలపించగా, కాసర్ల శ్యామ్ రాశారు. ఈ సినిమాకే ఈ పాట ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు.

దసరాకు రిలీజ్ చేసేలా.. ఫౌజీ షూటింగ్ స్పీడ్



ఈ ఏడాది ఆరంభంలో రాజాసాబ్‌తో ప్లాప్ ఇచ్చిన రెబల్ స్టార్ ప్రభాస్.. ఇదే ఏడాదిలో సాలిడ్ హిట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాడు. ప్రభాస్ నుంచి 'ఫౌజీ' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సీతారామం తర్వాత దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమా సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అఫీషియల్‌గా ప్రకటించనప్పటికీ.. వచ్చే దసరాకు ఫౌజీని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. కానీ ఈ ఏడాది డిసెంబరు పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఈ సినిమాను ముందుగా అనుకున్న సమయానికే ప్రేక్షకు లకు అందించాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం నిర్మాణ పనుల ను ముమ్మరం చేస్తూ ఏకకాలంలో షూటింగ్‌ను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. షెడ్యూల్ ప్రకారం సినిమాను పూర్తి చేయడం కోసం మేకర్స్ 'సెకండ్ యూనిట్'ను కూడా రంగంలోకి దించినట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఒక వైపు ప్రధాన తారాగణంపై దర్శకుడు హను రాఘవపూడి అత్యంత కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా, మరోవైపు ఈ సెకండ్ యూనిట్ సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్‌ను షూట్ చేస్తోందట. ఇలా రెండు యూనిట్‌లతో పని చేయడం వల్ల సమయంఆదా అవ్వడమే కాకుండా, క్వాలిటీ విషయంలో కూడా ఎక్కడా రాజీ పడకుండా అవుట్‌పుట్ వస్తుందని టీమ్ భావిస్తోంది. కాబట్టి..దసరాకు ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయినట్టే. కాకపోతే.. మేకర్స్ నుంచి ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

చింతామణి సొంత కథ



శ్రీరామ్, మహిమా గుప్త జంటగా నటిస్తున్న చిత్రం 'చింతామణి సొంతకథ'. ప్రేమ్‌రాజ్ దర్శకుడు. బి.రాజీవ్‌కుమార్, రాకేష్ కర్రె, డా.ఎన్వీరావు, శ్రీనివాస్ పసుపులేటి నిర్మాతలు. హైదరాబాద్‌లో ఈ చిత్రం పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ముహూర్తపు సన్నివేశానికి ప్రభుత్వ చీఫ్ విప్ అద్దంకి దయాకర్ క్లాప్ ఇవ్వగా, జీహెచ్ఎంసీ రిటైర్డ్ అసిస్టెంట్ కమీషనర్ వందనకుమార్ కెమెరా స్విచాన్ చేశారు. సోషల్ యాక్టివిస్ట్ డా.శ్రీనివాస్ తొలిషాట్‌కి గౌరవ దర్శకత్వం వహించగా, నటుడు కాశీ విశ్వనాథ్, రచయిత నివాస్ కలిసి దర్శకుడికి స్క్రిప్ట్‌ని అందించారు. అతిథులంతా చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. కథలోని స్ట్రాంగ్ కంటెంట్ నచ్చి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు నిర్మాతలు చెప్పారు.

కమర్షియల్ పంథాలో సాగే క్రైమ్ థ్రిల్లర్ ఇదని, ఇందులో భార్యభర్తల డ్రామా ఆసక్తికరంగా ఉంటుందని దర్శకుడు తెలిపారు. ఇంకా చిత్రబృందమంతా మాట్లాడారు.

విశ్వంభర'లో అవనిగా త్రిషా

చిరంజీవి నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సోషియో-ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'. వశిష్ఠ దర్శకత్వంలో మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్,వంశీ,ప్రమోద్ నిర్మిస్తున్నారు. పోస్ట్-ప్రొడక్షన్ పనులు చివరి దశలోఉన్న ఈ చిత్రం విడుదలకు దగ్గరవుతోంది. విడుదల చేసిన స్పెషల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో చిత్రంపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రంలో 'అవని' పాత్ర పోషించిన హీరోయిన్ త్రిషా కృష్ణన్ చిత్ర బృందం ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో సాంప్రదాయ దుస్తులలో వెలుగుతు న్న దీపాల పళ్ళెం పట్టుకుని త్రిష ఎంతో అద్భుతంగా కనిపిస్తోంది. గోల్డ్ కలర్ బ్యాక్‌డ్రాప్ పోస్టర్‌కు పండుగ వాతావరణాన్ని జోడించింది. దర్శకుడు వశిష్ఠ విజువల్ వండర్, మాస్ అప్పీల్ మేళవించి 'విశ్వంభర'ను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రంలో ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ ముఖ్య పాత్రలలో నటిస్తుండగా, మౌని రారు ఒక స్పెషల్ సాంగ్‌లో కనిపించనున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో ఈ సినిమా త్వరలోనే థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రానికి రచన-దర్శకత్వం: వశిష్ఠ, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, సంగీతం: ఎంఎం కీరవాణి, భీమ్స్ సిసిరోలియో, డీఓపీ: చోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్.



రాకాలో ద్విపాత్రాభినయం మలుపు?

అల్లు అర్జున్ రూపం వెనుక భారీ రహస్యం!



అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' చిత్రం ప్రస్తుతం సినీ రంగంలో సంచలనంగా మారింది. దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల కావడంతోనే భారీ చర్చ మొదలైంది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో అల్లు అర్జున్ పూర్తిగా కొత్తగా కనిపించారు. ముందు గుండు, వెనుక కొద్దిగా జుట్టుతో, ముఖాన్ని చేతులతో కప్పుకున్న తీరు భయానకంగా, రహస్యంగా ఉంది. సగం మనిషి, సగం తోడేలు స్వరూపంలో కనిపించనున్నట్టు ఈ చిత్రం సూచిస్తోంది.ఈ చిత్రంలో దీపిక పదుకొణే ప్రధాన కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర యోధురాలిగా ఉంటుందని సమాచారం. మరోవైపు రమ్యకృష్ణన్ కూడా కీలక పాత్రలో కనిపించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఫస్ట్ లుక్‌పై స్పందించిన రమ్యకృష్ణ.. "పరిధులను దాటి వెళ్లే అనుభవానికి సిద్ధంగా ఉండండి" అని చెప్పడం ఆమె పాత్రపై మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ రెండు పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకటి నాయక పాత్ర కాగా, మరొకటి ప్రతినాయక స్వభావం కలిగిన పాత్రగా ఉంటుందని సమాచారం. ప్రస్తుతం విడుదలైన రూపం ప్రతినాయక పాత్రదేనని చెబుతున్నారు. ఈ చిత్రంలో ఒకరి కంటే ఎక్కువ కథానాయికలు ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. సమంత రూత్ ప్రభు, రష్మిక మంధాన పేర్లు వినిపిస్తున్నప్పటికీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇక 'రాకా' అనే పదానికి రాక్షసుడు, పౌర్ణమి చంద్రుడు వంటి అర్థాలున్నాయి. ఈ చిత్రంలో నాయకుడి లోపల ఉన్న చీకటి, విధ్వంసక శక్తిని చూపించేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. విజ్ఞానకథాంశం, అసాధారణ శక్తుల నేపథ్యంతో ఈ చిత్రం రూపొందుతున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని యోచిస్తున్నారు.

జబ్బుల రవిక డిజైనర్ కోకలో మలైకా కెవ్వు కేక



బాలీవుడ్ సీనియర్ బ్యూటీ మలైకా అరోరా ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక సామ్రాజ్యాన్ని సృష్టించుకుంది. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోల్లో తన స్టైలిష్ లుక్స్‌తో అభిమానుల గుండెల్లో మంటలు రేపుతోంది. ముఖ్యంగా ఆ జబ్బుల రవిక (పఫ్ స్లీవ్ బ్లౌజ్), కాంబినేషన్ డిజైనర్ కోకలో మల్లా మెరిసిపోతున్న తీరు -కేక- పెట్టించేలా ఉంది. సాంప్రదాయ చీరకట్టుకు మోడ్రన్ టచ్ ఇస్తూ మలైకా చేస్తున్న ఈ ఫ్యాషన్ ప్రయోగాలు నెటిజన్లను మంత్రముగ్ధ లను చేస్తున్నాయి. ఇది గౌరి అండ్ నైనిక డిజైనర్ శారీ. ప్రస్తుతం 52 ఏళ్ల వయసులో ఉన్నా కానీ..మలైకా తన ఫిట్‌నెస్‌తో నేటి తరం హీరోయిన్లకు గట్టి పోటీనిస్తోంది. వయసు అనేది కేవలం ఒక నంబర్ మాత్రమేనని నిరూపిస్తోంది. బికినీలు, స్విమ్ వేర్లలో ఎంతటి గ్లామర్‌ను చిందిస్తుందో.. చీరకట్టు వంటి ట్రెడిషనల్ అవతారాల్లో అంతే హుందాతనాన్ని ప్రదర్శిస్తోంది. మలైకా ఫ్యాషన్ సెన్స్ నుండి నేటితరం నేర్చుకోవాల్సింది ఏమిటంటే.. బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా దుస్తులను ఎంపిక చేసుకోవడం.. ఏ రకమైన దుస్తులనైనా పూర్తి ఆత్మవిశ్వాసంతో ధరించడం. మలైకా వ్యక్తిగత జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కెరీర్ పరంగా ఏమాత్రం వెనకడుగు వేయలేదు. ఆర్బాజ్ ఖాన్‌తో వివాహ బంధం ముగిసినా.. ఆ తర్వాత అర్జున్ కపూర్‌తో ప్రేమాయణం బ్రేకప్ అయినా.. కుంగిపోకుండా తన కెరీర్‌పై దృష్టి సారించింది. వ్యక్తిగత బాధలను తన వృత్తిగత ఎదుగుదలకు అడ్డంకిగా మార్చుకోకుండా.. మరింత స్ట్రాంగ్‌గా నిలబడటం మలైకాలోని గొప్ప లక్షణం. ప్రస్తుతం ఈ బ్యూటీ తన ఫోకస్ అంతా కెరీర్, ఫిట్‌నెస్‌పైనే ఉంచుతూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తోంది. వెండితెరపై ఐటమ్ సాంగ్స్‌తో ఒకప్పుడు ఊపు ఊపిన మలైకా ప్రస్తుతం రియాలిటీ షోలకు జడ్జిగా రాణిస్తోంది. ఇండియాస్ బెస్ట్ డ్యాన్సర్, ఝలక్ దిఖ్లా జా, సూపర్ మోడల్ ఆఫ్ ది ఇయర్ వంటి పాపులర్ షోలలో జడ్జిగా వ్యవహరిస్తూ తన విలక్షణమైన శైలిని ప్రదర్శిస్తోంది. అలాగే తన సొంత షో -మూవింగ్ ఇన్ విత్ మలైకా- ద్వారా తన వ్యక్తిగత జీవితాన్ని ప్రేక్షకులతో పంచుకుంది. సినిమా ఆఫర్లు ఈ బ్యూటీని ఎందుకు వరించడం లేదనే చర్చ వస్తే.. మలైకాకేవలం స్పెషల్ సాంగ్స్ లేదా గెస్ట్ రోల్స్ కే పరిమితం కావడం.. పూర్తి స్థాయి నటిగా కంటే ఫ్యాషన్ ఐకాన్‌గా ఉండటానికే మొగ్గు చూపడం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ఇక మలైకా అరోరా కొత్త రిలేషన్ గురించి సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. అర్జున్ కపూర్‌తో విడిపోయిన తర్వాత ఈ భామ -స్ప్లిట్స్‌విల్లా శ6- ఫేమ్ సోరబ్ భేడీతో ప్రేమలో ఉన్నట్లు పుకార్లు షికారు చేశాయి. అయితే ఈ వార్తలపై సోరబ్ స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు. తామిద్దరం కేవలం స్నేహితులమని ఒకరినొకరు బాగా నమ్ముతామని పేర్కొంటూ ఈ రూమర్లకు చెక్ పెట్టారు. మలైకా కూడా ప్రస్తుతం తన ఒంటరి జీవితాన్ని ఎంజాయ్ చేస్తూ కెరీర్‌పైనే దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com